


www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

TUESDAY 08TH SEPTEMBER 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 174 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 08 సెప్టెంబర్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :174 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మ్యాట్రీమోనీ పేరుతో భారీ మోసాలు

### ఫాక్ మ్యాట్రిమోనీతో డబ్బులు వసూలు

హైదరాబాద్,సెప్టెంబర్7 పెళ్లి కుదరాలి.. పిల్లల జీవితం బాగుండాలి.. అనే తల్లిదండ్రుల ఆశ పడుతుంటారు. తమ స్థాయికి మించి కూడా మంచి సంబంధాల కోసం వెతుకుతుంటారు. బంధువులు తెలిసిన వారితో పాటు ఇటీవల కాలంలో మ్యాట్రీమోనీలను కూడా ఆశ్రయిస్తున్నారు. అయితే తల్లిదండ్రుల ఆశను ఆసరాగా చేసుకుని కొందరు సైబర్ కేటుగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే నల్గొండ జిల్లాలో వెలుగు చూసింది. మీ అమ్మాయికి పెళ్లి సంబంధం చూస్తున్నారా? పెళ్లి కుదిరిందానండీ.. మాది పలానా మ్యాట్రీమోనీ.. మీ అమ్మాయికి తగిన సంబంధాలు మావద్ద ఉన్నాయి. అబ్బాయి


# కోటి ఓట్ల తొలగింపునకు కుట్ర

- బీజేపీ వ్యతిరేక ఓట్లపై ప్రత్యేక నిఘా
- కొడంగల్‌లో 81 వేల ఓట్లు గల్లంతు
- పేదలు, గిరిజనుల ఓట్లపైనా కుట్ర
- దీనిపై లౌకిక శక్తులు ఏకం కావాలి
- సర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,సెప్టెంబర్7 తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యతిరేక ఓటర్లను గుర్తించేందుకు బీజేపీ ప్రత్యేక ఏజెన్సీలను ఏర్పాటు చేసిందని విమర్శించారు. 2009 నుంచి ఓటింగ్ సరళిని పరిశీలించి బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. రవీంద్రభారతిలో నేడు రైతు నేత సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. నరేంద్ర మోదీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవస్థ మొత్తం సిద్ధమవుతోందని అన్నారు. అందుకే ఎస్ఐఆర్ పేరుతో కొత్త కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. తెలంగాణలో కోటి ఓట్లు తొలగిస్తున్నా బీఆర్ఎస్ స్పందించడం లేదని మండిపడ్డారు. తన నియోజకవర్గం కొడంగల్‌లో వలస వెళ్లిన వేలాది మంది పేదల ఓట్లను తొలగిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కొడంగల్‌లో 81 వేల ఓట్లను అనామలీస్ జాబితాలో చేర్చారని తెలిపారు. ప్రస్తుత ఓట్లతోనే 2029లో మోదీ ఓటమికి పునాది పడుతుందని అన్నారు. బీజేపీ వ్యతిరేక ఓట్లు అంటే మైనార్టీలవే అనుకోవద్దని సీఎం చెప్పారు. పేదలు, గిరిజనుల ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. జాతీయ స్థాయిలో లౌకిక శక్తులు ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల కోసం జీవితాన్ని అంకితం చేసిన సారంపల్లి మల్లారెడ్డి మరణం రైతాంగానికి తీరని లోటని సీఎం అన్నారు. రైతు సమస్యలపై అవగాహన ఉన్న నాయకత్వం క్రమంగా తగ్గుతోందని పేర్కొన్నారు. కౌలు రైతులు, గిట్టుబాటు ధరలు సహా అనేక రైతు సమస్యలపై సారంపల్లికి అపారమైన అవగాహన ఉందని కొనియాడారు. కమ్యూనిస్టు ఉద్యమాల పోరాటాల వల్లే కాంగ్రెస్ పలు చట్టాలు తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు. కార్మికులు, పేదల సమస్యలపై కమ్యూనిస్టులు చేసిన పోరాటాలు తమ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా దోహదపడ్డాయని చెప్పారు. తెలంగాణలో సర్? ప్రక్రియ మొదలవ్వకముందు ప్రధాన ప్రతిపక్షం మాట్లాడింది. కోటి ఓట్లు తొలగించిన తర్వాత సర్?కు వ్యతిరేకంగా వారు ఒక్కమాట కూడా మాట్లాడటం లేదు. బీజేపీ కుట్రపూరితంగా

➤ మిగతా 2వ పేజీలో..



## దేశాన్ని ముందుకు నడిపిస్తున్నది మహిళలే

- భారత చరిత్రలో మహిళలది కీలక పాత్ర..
- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్7: భారతదేశ చరిత్ర, వారసత్వంలో మహిళలు ఎల్లప్పుడూ మార్పునకు మార్గదర్శకులుగా నిలుస్తూ దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. వారి నాయకత్వ పటిమను మరింత బలోపేతం చేసేందుకు సరైన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. నేడు ఫరీదాబాద్‌లో జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) ఆధ్వర్యంలో మహిళా శాసనసభ్యుల కోసం నిర్వహించిన రెండు రోజుల వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఓం బిర్లా మాట్లాడుతూ.. "భారతదేశ చరిత్రలో మహిళలు ఎప్పుడూ మార్పునకు మార్గదర్శకులుగా ఉన్నారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి దేశ నిర్మాణం వరకు, రాజ్యాంగ రూపకల్పన నుంచి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడం వరకు వారి పాత్ర ఎంతో విశిష్టమైనది" అని కొనియాడారు. దేశం సంస్థాగత నిర్మాణం, ఆధ్యాత్మిక, మత, సాంస్కృతిక సంప్రదాయాలలో మహిళల సహకారం, గౌరవం, నాయకత్వం

➤ మిగతా 2వ పేజీలో..

## అసెంబ్లీ వద్ద రచ్చ..

- సమావేశాల ప్రారంభానికి ముందు ఉద్రిక్తత
- హామీల అమలుపై బీఆర్ఎస్ నేతల నిరసన
- నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి నేతలు
- నినాదాలు, ప్లకార్డులతో మూకుమ్మడి నిరసన
- పోలీసులు అడ్డుకోవడంతో వాగ్వాదం, తోపులాట
- అసెంబ్లీ మెయిన్ గేటు వద్ద హరీశ్‌రావును అరెస్ట్
- మరింతగా నెలకొన్న ఉద్రిక్త వాతావరణం
- పోలీసులతో వాగ్వాదంలో కేటీఆర్ కు గాయాలు
- ప్రభుత్వ తీరుపై తీవ్రంగా మండిపడ్డ బీఆర్ఎస్
- పోలీసుల తీరుపై తీవ్ర స్థాయిలో కేటీఆర్ ఆగ్రహం
- తోపులాటలో గాయపడ్డ మహిళా ఎమ్మెల్యేలు
- రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు

హైదరాబాద్,సెప్టెంబర్7 తెలంగాణ అసెంబ్లీ సమావేశాల ప్రారంభానికి ముందు అసెంబ్లీ ముందు ఉద్రిక్తత చోటు చేసుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన, హామీల అమలుపై నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి రావడం అసలు ఘర్షణకు కారణం అయింది. నినాదాలు, ప్లకార్డులతో వచ్చిన బీఆర్ఎస్ సభ్యులను పోలీసులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావును పోలీసులు అదుపులోకి

➤ మిగతా 2వ పేజీలో..



## తెలంగాణలో 'సర్' గడువు మరోసారి పొడిగింపు

- అక్టోబర్ 7 వరకు పొడిగిస్తూ ఈసి నిర్ణయం
- నవంబర్ 9న తుది ఓటర్ల జాబితా విడుదల

న్యూఢిల్లీ,సెప్టెంబర్7 తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమం గడువును కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది. జాబితాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లు దాఖలు చేసేందుకు అక్టోబర్ 7వ తేదీ వరకు అవకాశం కల్పించింది. ఈ మేరకు

## యెమెన్‌లో మళ్లీ భగ్గుమన్న హింస..

- ప్రభుత్వ దళాలు, హౌతీల మధ్య యుద్ధం
- నాలుగు రోజుల్లో 117 మంది దుర్మరణం



న్యూఢిల్లీ,సెప్టెంబర్7 యెమెన్‌లో మళ్లీ హింస ప్రజ్వరిల్లింది. ప్రభుత్వ బలగాలకు, హౌతీ తిరుగుబాటుదారులకు మధ్య పశ్చిమ ప్రావిన్సులైన తాయిజ్, హోదైదాలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న భీకర ఘర్షణల్లో కనీసం 117 మంది మరణించారు. కొంతకాలంగా ప్రశాంతంగా ఉన్న యుద్ధ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కడంతో దేశంలో మళ్లీ పూర్తిస్థాయి యుద్ధం మొదలవుతుందనే ఆందోళనలు

➤ మిగతా 2వ పేజీలో..

## త్రివిధ దళాల సామర్థ్యం మరింత బలోపేతం

- 1.10 లక్షల కోట్లతో ఆయుధాలు కొనుగోళ్లు
- అత్యాధునిక ఆరుద్ర రాడార్లుకు ప్రాముఖ్యత
- కొనుగోళ్ల ప్రతిపాదనలకు ఆమోదముద్ర



న్యూఢిల్లీ,సెప్టెంబర్7 దేశ త్రివిధ దళాల సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా రక్షణశాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఏకంగా 1.10 లక్షల కోట్ల రూపాయల వ్యయంతో ఆయుధాలు, సైనిక పరికరాల

➤ మిగతా 2వ పేజీలో..

## పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు ఒకే నిబంధన

- గ్యాస్ వినియోగదారులకు కేంద్రం తీపికబురు

న్యూఢిల్లీ,సెప్టెంబర్7 వంట గ్యాస్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇక గ్రామీణ ప్రాంతాల్లోనూ 25 రోజులకే ఎల్‌పీజీ సిలిండర్ రీఫిల్ బుక్ చేసుకోవచ్చు. ఇప్పటివరకు అక్కడ 45 రోజుల వ్యవధి ఉండేది. పట్టణ, గ్రామీణ ప్రాంతాలన్నింటికీ ఇక 25 రోజుల నిబంధనే అమల్లో ఉంటుంది. ఈ మార్పును వెంటనే

➤ మిగతా 2వ పేజీలో..




## అసెంబ్లీకి వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దు

- తెలంగాణ రాష్ట్ర హైకోర్టు పోలీసులకు ఆదేశం
- ఉల్లంఘనపై స్పీకర్ చర్యలు తీసుకుంటారు
- రాష్ట్ర హోం శాఖకు హైకోర్టు నోటీసులు జారీ

హైదరాబాద్,సెప్టెంబర్7 తెలంగాణ శాసనసభకు వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దని రాష్ట్ర పోలీసులను హైకోర్టు సోమవారం ఆదేశించింది. శాసనసభ్యులు ఏవైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఆ వ్యవహారాన్ని స్పీకర్ చూసుకుంటారని, పోలీసులు

➤ మిగతా 2వ పేజీలో..



## అసెంబ్లీకి వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దు

వారిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని న్యాయస్థానం స్పష్టం చేసింది. అసెంబ్లీ సమీపంలో సోమవారం ఉదయం చోటుచేసుకున్న పరిణామాలను పరిగణనలోకి తీసుకున్న ఉన్నత న్యాయస్థానం, ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉదంతంపై రాష్ట్ర హోం శాఖకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. విచారణలో భాగంగా, మహిళా ఎమ్మెల్యేలపై దాడికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారులను గుర్తించాలని ఆదేశించింది. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర నివేదికను సమర్పించాలని డీజీపీని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. ఉదయం అసెంబ్లీ వద్ద జరిగిన పరిణామాల నేపథ్యంలో హైకోర్టు ఆదేశాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు ఒకే నిబంధన

అమలు చేయాలని ప్రభుత్వ రంగ చమురు సంస్థలను కేంద్రం ఆదేశించింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీఎల్), భారత్ పెట్రోలియం (బీపీసీఎల్), హిందుస్థాన్ పెట్రోలియం (హెచ్‌పీసీఎల్) ఈ నిబంధనను అమలు చేయనున్నాయి. రీఫిల్ బుకింగ్‌లో పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య ఉన్న తేడా ఇక ఉండదు. కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు, పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ సోమవారం ఈ విషయాన్ని వెల్లడించారు. ఎల్‌పీజీ సరఫరా పరిస్థితి మెరుగుపడిందని తెలిపారు. రీఫిల్ బకాయిలు కూడా గణనీయంగా తగ్గాయని చెప్పారు. దీంతో 45 రోజుల నిబంధనను సడలించినట్లు పేర్కొన్నారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల కారణంగా ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎల్‌పీజీ సరఫరాపై ఒత్తిడి పెరిగింది. దీంతో డిమాండ్‌ను నియంత్రించేందుకు పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల వ్యవధిని కేంద్రం తీసుకొచ్చింది. ఇప్పుడు పరిస్థితి మెరుగుపడటంతో ఆ పరిమితిని తొలగించింది.

## కోటి ఓట్ల తొలగింపునకు కుట్ర

వ్యవహరిస్తున్నప్పుడు ప్రధాన ప్రతిపక్షం ఆ అంశాన్ని లేవనెత్తడం లేదు. 2029లో జరగబోవు ఎన్నికల్లో నరేంద్రమోదీ ఓటమికి ఈ ఓట్లతోనే పునాది పడుతుంది. ఈ ఓట్లు తొలగిస్తే మోదీకి వెయ్యేనుగుల బలం చేకూరుతుంది. ఎన్నికలు ఎప్పుడో ఉన్నాయి అప్పుడు చూద్దామనుకోవద్దు. గెలుపోటములను నిర్ణయించేంది ఎస్?ఐఆర్ అని అన్నారు. వ్యవసాయం గురించి సాధికారంగా మాట్లాడగలిగిన వ్యక్తి సారంపల్లి మల్లారెడ్డి అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భూమిలోని సారం నుంచి మొదలుపెట్టి నీరు, విత్తనం, పెట్టుబడి, పంట, గిట్టుబాటు ధర.. అన్ని అంశాలు కూలంకషంగా చెప్పేవారని గుర్తుచేశారు. వ్యవసాయం గురించి అవగాహన కోసం సారంపల్లి మల్లారెడ్డి రాసిన పుస్తకాలు చదివానని తెలిపారు. సారంపల్లి మల్లారెడ్డిని తక్కువసార్లే కలిసినప్పటికీ, ఆయన అంటే అపారమైన గౌరవం ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కమ్యూనిస్టుల పోరాటాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఉపయోగపడ్డాయని చెప్పారు.దున్నేవాడికే భూమి అంటూ ఎన్నో రైతు సమస్యలపై కమ్యూనిస్టులు పోరాడారని రేవంత్ రెడ్డి కొనియాడారు. కమ్యూనిస్టులు అంటే తనకు పరోక్షంగా చాలా అభిమానమని వివరించారు. అసైన్డ్?, పోడు పట్టాలు దక్కాయంటే పోరాటం కమ్యూనిస్టులది, పరిష్కారం కాంగ్రెస్?దని వివరించారు. వారి ఉద్యమాల ఫలితంగానే కాంగ్రెస్ అనేక చట్టాలు తెచ్చిందని గుర్తుచేశారు.

## తెలంగాణలో 'సర్' గడువు మరోసారి పొడిగింపు

సవరించిన షెడ్యూల్‌ను ఈసీ విడుదల చేసింది. గతంలో పొడిగించిన షెడ్యూల్ ప్రకారం ఈ గడువు సెప్టెంబర్ 16తో ముగియాల్సి ఉంది. అయితే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు మరింత సమయం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి వేర్వేరుగా లేఖలు రాశారు. వారి విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం, గడువును మరోసారి పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. కొత్త షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 7 వరకు అభ్యంతరాలను స్వీకరించి, వాటిని పరిష్కరించిన అనంతరం నవంబర్ 9వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ఈసీ నిర్ణయంతో కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలనుకునే వారికి, అలాగే జాబితాలో తప్పులను సరిదిద్దుకోవాలనుకునే వారికి అదనపు సమయం లభించినట్లయింది.

## దేశాన్ని ముందుకు నడిపిస్తున్నది మహిళలే

ఎన్నటికీ మరువలేనివని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో మహిళలు కేవలం మార్పునకు సంకేతంగా నిలవడమే కాకుండా, వివిధ రంగాలలో అపూర్వమైన విజయాలు సాధిస్తూ, తమ నాయకత్వ ప్రతిభను ప్రదర్శిస్తున్నారని ఓం బిర్లా అన్నారు. వారిలో ఉన్న సహజసిద్ధమైన నాయకత్వ లక్షణాలను గుర్తించి, వాటికి మరింత పదును పెట్టేందుకు తగిన అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. "మహిళలకు సాధికారత కల్పించడం, వారి కోసం ఇలాంటి సామర్థ్య పెంపుదల వర్క్‌షాప్‌లు నిర్వహించడం రెండూ అత్యంత ముఖ్యమైన అంశాలు" అని ఆయన నొక్కిచెప్పారు. ఈ సందర్భంగా, మహిళా శాసనసభ్యుల కోసం ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రాహత్కర్‌ను ఓం బిర్లా ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మహిళా నాయకులలో కొత్త స్ఫూర్తిని నింపుతాయని, ప్రజాసేవలో వారిని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వర్క్‌షాప్ ద్వారా మహిళా ప్రజాప్రతినిధులు కొత్త విషయాలు నేర్చుకుని, తమ తమ నియోజకవర్గాల్లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు.

## నష్టాలతో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు

న్యూఢిల్లీ,సెప్టెంబర్7 దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయ ఉద్రిక్తతలు, చమురు ధరల్లో అస్థిరత, వడ్డీ రేట్లు మరింత పెరగొచ్చన్న ఆందోళనలు ఇన్వెస్టర్లపై ప్రభావం చూపాయి. ముఖ్యంగా ఐటీ, మెటల్, ప్రభుత్వ రంగ బ్యాంకుల షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తడంతో సూచీలు దిగజారాయి. సెన్సెక్స్ 382.62 పాయింట్లు నష్టపోయి 76,132.81 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 118.55 పాయింట్లు కోల్పోయి 23,779.15 వద్ద ముగిసింది. రెండు సూచీలు సుమారు 0.5 శాతం చొప్పున నష్టపోయాయి. నిఫ్టీ సాంకేతికంగా కీలక స్థాయికి చేరిందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. 23,800 స్థాయి గతంలో కీలక మద్దతుగా నిలిచింది. ఇప్పుడు అదే స్థాయి తక్షణ నిరోధంగా మారే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. నిఫ్టీ ఈ స్థాయిని అధిగమించి నిలదొక్కుకోకపోతే అమ్మకాల ఒత్తిడి కొనసాగే అవకాశముందని చెబుతున్నారు. మరోవైపు 23,750–23,700 స్థాయిని తక్షణ మద్దతుగా నిపుణులు చూస్తున్నారు. ఈ స్థాయి కంటే దిగువన నిఫ్టీ ముగిస్తే మరింత అమ్మకాలు జరిగి 23,600 ప్రాంతం వరకు పడిపోయే అవకాశం ఉందని విశ్లేషిస్తున్నారు. నిఫ్టీలో ఇన్ఫోసిస్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్ షేర్లు ఎక్కువగా నష్టపోయాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 0.46 శాతం తగ్గగా, స్మాల్‌క్యాప్ 0.02 శాతం స్వల్పంగా పెరిగింది. రంగాల వారీగా ఐటీ, మెటల్ షేర్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు, రియల్టీ, మీడియా షేర్లు కూడా వెనుకబడ్డాయి. అయితే ఫార్మా, హెల్త్‌కేర్ షేర్లు మాత్రం మార్కెట్ ప్రతికూలతను తట్టుకొని మెరుగ్గా రాణించాయి. అంతర్జాతీయ పరిణామాలు, చమురు ధరల కదలికలపై ఇన్వెస్టర్లు నిశితంగా దృష్టి పెట్టారు.

## మ్యాట్రిమోనీ పేరుతో భారీ మోసాలు

ప్రొఫైల్ పెట్టామంటారా.. అంటూ కేటుగాళ్లు ఫోన్ లో అడుగుతారు. తల్లిదండ్రులు ఆసక్తి చూపగానే వెంటనే వాట్సాప్‌లో ఓ అందమైన అబ్బాయి ఫొటో.. దాంతోపాటు ఆకట్టుకునే ప్రొఫైల్ పంపిస్తారు. ఎన్ఆర్ఐ.. డాక్టర్.. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్.. భారీ జీతం.. కోట్ల విలువైన ఆస్తులు అంటూ ప్రొఫైల్‌ను నమ్మేలా చేస్తారు. అబ్బాయి నచ్చాడని చెప్పగానే అసలు కథ మొదలవుతుంది. అబ్బాయి నచ్చాడని చెప్పగానే అసలు కథ మొదలవుతుంది. మీ పేరు రిజిస్టర్ చేయాలంటే రూ.5 వేలు పంపండి. అబ్బాయి తల్లిదండ్రుల ఫోన్ నంబర్ ఇస్తాం. మరికొన్ని మంచి ప్రొఫైల్స్ కూడా పంపిస్తాం అంటూ నమ్మిస్తారు. పెళ్లి సంబంధం కుదిరే ఆశతో తల్లిదండ్రులు డబ్బులు పంపిస్తారు. డబ్బులు అందిన కొద్దిసేపటికే అబ్బాయి తల్లిదండ్రుల పేరుతో ఓ ఫోన్ నంబర్ ఇస్తారు. కానీ ఆ నంబర్‌కు కాల్ చేస్తే.. "ఈ నంబర్ ప్రస్తుతం పనిచేయడం లేదు" అనే సమాధానం వస్తోంది. మ్యాట్రిమోనీకి ఫోన్ చేస్తే.. స్విచ్ఛాఫ్ వస్తుంది. వాట్సాప్‌లో పంపిన ప్రొఫైల్ లేదు.. ఫోన్ కాల్ చేసిన వ్యక్తి లేడు.. డబ్బులు మాత్రం తిరిగి రాక తల్లిదండ్రులు సైబర్ కేటుగాళ్ల చేతిలో మోసపోతున్నారు. వీటితోపాటు మరో తరహాలోనూ ఈ మోసాలు జరుగుతున్నాయి. ముందుగా పేరున్న మ్యాట్రిమోనీ సంస్థల్లో కొంత మొత్తాన్ని చెల్లించి.. అక్కడి ప్రొఫైల్స్‌ను పరిశీలిస్తారు. పక్కా వ్యూహంతో వారికి నచ్చిన ప్రొఫైల్స్ పట్టుకుని వేటకు బయలు దేరుతారు. ఎక్కువ కాలంగా సంబంధం కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలు.. వయసు దాటిపోతున్న యువతీ యువకులు.. రెండో పెళ్లి కోసం చూస్తున్నవారు.. ఇలా ప్రత్యేకంగా టార్గెట్ చేసుకుంటారు. ఆ తర్వాత తామే మ్యాట్రిమోనీ నిర్వాహకులమని పరిచయం చేసుకుని.. మీకు మంచి సంబంధం కుదురుస్తాం అంటూ రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు అడ్వాన్స్ తీసుకుంటారు. డబ్బులు చేతికి వచ్చాక ఫోన్ ఎత్తరు. ఒకవేళ ఎత్తినా.. సంబంధం మాట్లాడుతున్నాం.. కొంత సమయం పడుతుంది అంటూ కాలయాపన చేస్తారు. చివరకు పూర్తిగా అందుబాటులో లేకుండా పోతారు. మ్యాట్రిమోనీ సంస్థల పేరుతో మోసగాళ్లు పక్కా వ్యూహంతో బాధితులను మోసం చేస్తున్నారు. ఒక్కొక్కరి నుంచి రూ.5 వేలు.. రూ.10 వేలు మాత్రమే తీసుకుంటారు. బాధితులు కూడా "ఇంత చిన్న మొత్తానికి పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదు. కానీ ఇలాంటి వాళ్లు పదుల సంఖ్యలో.. వందల సంఖ్యలో కుటుంబాలను టార్గెట్ చేస్తే.. అదే పెద్ద మొత్తంగా మారుతుంది. ఈ తరహా మ్యాట్రిమోనీ కాల్స్ ఉమ్మడి నల్లగొండ, కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్ ప్రాంతాల నుంచి వస్తున్నట్లు తల్లిదండ్రులు చెబుతున్నారు. చిన్న మొత్తాల్లోనే మోసం చేస్తుండటంతో చాలామంది బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడం లేదు. అందుకే బయటకు కనిపించే కేసుల కంటే.. వాస్తవంగా మోసపోయిన వారి సంఖ్య ఎక్కువగా ఉండే అవకాశం ఉందనే అనుమానాలను పోలీసులు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి మోసాలపై ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు చెబుతున్నారు.మ్యాట్రిమోనీ పేరుతో ఫోన్ వస్తే వెంటనే నమ్మొద్దని పోలీసులు, సైబర్ నిపుణులు సూచిస్తున్నారు. సంస్థ పూర్తి వివరాలు తెలుసుకోవాలనీ, కార్యాలయ చిరునామా, సంప్రదింపు వివరాలు పరిశీలించాలనీ సూచిస్తున్నారు గుర్తింపు లేని వ్యక్తిగత నంబర్లకు డబ్బులు పంపకూడదనీ, అబ్బాయి, కుటుంబ సభ్యుల వివరాలను స్వతంత్రంగా తెలుసుకోవాలని, ఫొటోలు, ఉద్యోగం, ఆస్తుల వివరాలను మాత్రమే నమ్మకూడదనీ సైబర్ నిపుణులు చెబుతున్నారు తొందరపెట్టి డబ్బులు అడిగితే అప్రమత్తం కావాలనీ, మోసం జరిగితే చెల్లింపు వివరాలు, ఫోన్ నంబర్లు, వాట్సాప్ చాట్స్, ప్రొఫైల్ ఫొటోలు భద్రపరచాలనీ సూచిస్తున్నారు.

## యెమెన్‌లో మళ్లీ భగ్గుమన్న హింస..

వ్యక్తమవుతున్నాయి. వైద్య అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, గురువారం నుంచి మొదలైన ఈ పోరులో 54 మంది ప్రభుత్వ సైనికులు ప్రాణాలు కోల్పోగా, అనేకమంది గాయపడ్డారు. అదే సమయంలో, హోదైదా ప్రావిన్సులోని హౌతీ అధీనంలో ఉన్న ఆసుపత్రుల సమాచారం ప్రకారం, 63 మంది హౌతీ సభ్యులు మరణించారు. దీంతో ఇరుపక్షాల మృతుల సంఖ్య 117కు చేరినట్లు వైద్య వర్గాలు ధ్రువీకరించాయి. వ్యూహాత్మకమైన బాబ్ అల్–మందబ్ జలసంధి సమీపంలో హౌతీలు పెద్ద ఎత్తున దాడులకు దిగడంతో ఈ ఘర్షణలు మొదలయ్యాయి. గత 24 గంటల్లో హౌతీలు కొన్ని ప్రాంతాల్లో వేగంగా ముందుకు చొచ్చుకురావడంతో, ప్రభుత్వ దళాలు వారిపై ఎదురుదాడికి దిగాయి. శుక్రవారం యెమెన్ ప్రభుత్వ యుద్ధ విమానాలు హోదైదా, తాయిజ్ ప్రావిన్సుల్లోని హూతీల స్థావరాలపై వైమానిక దాడులు జరిపి భూతల దళాలకు మద్దతుగా నిలిచాయి. ప్రభుత్వ సైనిక అధికారి ఒకరు తెలిపిన వివరాల ప్రకారం, హౌతీలు స్వాధీనం చేసుకున్న కొన్ని కీలక స్థానాలను ప్రభుత్వ దళాలు మెరుపు వేగంతో జరిపిన ప్రతిదాడిలో తిరిగి చేజిక్కించుకున్నాయి. ఇటీవలి సంవత్సరాలలో పశ్చిమ యెమెన్‌లో ఇంతటి తీవ్రస్థాయిలో భూతల పోరాటం జరగడం ఇదే మొదటిసారని నిపుణులు విశ్లేషిస్తున్నారు. 2014 చివర్లో హౌతీలు రాజధాని సనాతో పాటు ఉత్తర యెమెన్‌లోని చాలా ప్రాంతాలను ఆక్రమించుకోవడంతో యెమెన్‌లో అంతర్యుద్ధం ప్రారంభమైంది. ఆ తర్వాత 2015లో, అంతర్జాతీయ గుర్తింపు పొందిన యెమెన్ ప్రభుత్వానికి మద్దతుగా సౌదీ అరేబియా నేతృత్వంలోని సంకీర్ణ దళాలు రంగంలోకి దిగిన విషయం తెలిసిందే.

## త్రివిధ దళాల సామర్థ్యం మరింత బలోపేతం

కొనుగోళ్లకు పచ్చజెండా ఊపింది. ఈ మేరకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన సమావేశమైన డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ పలు కీలక ప్రతిపాదనలకు ప్రాథమిక ఆమోదం తెలిపింది. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా ఆమోదం పొందిన ప్రతిపాదనల్లో 98 శాతం దేశీయ రక్షణ రంగ సంస్థల నుంచే కొనుగోళ్లు చేయనున్నట్లు స్పష్టం చేసింది.సాయుధ దళాల ఆధునీకరణే లక్ష్యంగా ఈ ఏడాదిని 'సంస్కరణల సంవత్సరం'గా ప్రకటించిన రక్షణశాఖ త్రివిధ దళాల బలోపేతానికి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎలాంటి పరిస్థితులనైనా దీటుగా ఎదుర్కొనేందుకు వీలుగా సైన్యానికి అవసరమైన ఆయుధ పరికరాల సేకరణకు పచ్చజెండా ఊపింది. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన సమావేశమైన డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ ఏకంగా రూ. 1.10 లక్షల కోట్ల విలువైన ఆయుధ సంపత్తి కొనుగోళ్ల ప్రతిపాదనలకు ప్రాథమిక ఆమోదముద్ర వేసింది. డీఏసీ ఆమోదించిన ప్రతిపాదనల్లో భారత సైన్యానికి అవసరమైన కెమికల్, బయోలాజికల్, రేడియోలాజికల్, న్యూక్లియర్ రెక్కీ వాహనాలు ఉన్నాయి. ఈ వాహనాలు కలుషితమైన ప్రాంతాలను గుర్తించి, పర్యవేక్షించడంతో పాటు మార్కింగ్ చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయి. అత్యంత క్లిష్టమైన సరిహద్దు భూభాగాల్లో దళాల వేగవంతమైన కదలికలు, లాజిస్టిక్స్, ఆపరేషనల్ సపోర్ట్ కోసం హై మొబిలిటీ వెహికల్స్ కొనుగోలుకు డీఏసీ ఆమోదం తెలిపింది. శత్రువులకు ముకుతాడు వేసేలా సవాలుతో కూడిన ప్రాంతాల్లో అత్యంత వేగంగా, సమర్థవంతంగా మందుపాతరలను అమర్చేందుకు సెల్ఫ్–ప్రొపెల్డ్ మెకానికల్ మైన్ లేయర్స్ కొనుగోలుకు సైతం ఆమోదముద్ర వేసింది. యుద్ధ సమయాల్లో క్లిష్టమైన భౌగోళిక ప్రాంతాల్లో అత్యంత సంక్లిష్టమైన మిషన్లలో కీలకంగా వ్యవహరించే అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్లు, ట్రాల్ ట్యాంకులు, సర్వత్ర బ్రిడ్జ్ సిస్టమ్, అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ల కొనుగోలుకు డీఏసీ ఆమోదం తెలిపింది.

భారత నావికాదళం కోసం 'ఆరుద్ర' రాడార్లతో పాటు మెరైన్ గ్యాస్ టర్బైన్ల రూపకల్పన, అభివృద్ధి, కొనుగోలుకు డీఏసీ ఆమోదం తెలిపింది. వివిధ నావల్ ఎయిర్ స్టేషన్లలో ప్రస్తుతం ఉన్న ఎయిర్ రూట్ సర్వైలెన్స్ రాడార్ల స్థానంలో ఈ అత్యాధునిక ఆరుద్ర రాడార్లను ప్రవేశపెట్టనున్నారు. యుద్ధనౌకలకు ఇంధన సిస్టమ్‌గా పనిచేసే మెరైన్ గ్యాస్ టర్బైన్ల కొనుగోలుతో ఇంజిన్ల విషయంలో విదేశీ సంస్థలపైన ఆధారపడటం తగ్గుతుందని రక్షణ శాఖ స్పష్టం చేసింది.భారత వాయుసేనకు చెందిన ఫైటర్ జెట్లు, రవాణా విమానాలు, హెలికాప్టర్ల యుద్ధ సామర్థ్యాన్ని పెంచే పలు ప్రతిపాదనలకు సైతం డీఏసీ ఆమోదం తెలిపింది. శత్రుదేశాల నిఘా రాడార్లను సమర్థంగా అడ్డుకునే గ్రౌండ్–బేస్డ్ మల్టీ–పర్పస్ జామర్ల కొనుగోలుకు పచ్చజెండా ఊపింది. రక్షణ వ్యవస్థల భద్రతను డిజిటలైజ్ చేస్తూ 'డిఫెన్స్ ఫోర్సెస్ సెక్యూర్ యాక్సెస్ కార్డ్' వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు డీఏసీ అంగీకారం తెలిపింది. దీని ద్వారా దళాల్లో ఇప్పటివరకు ఉన్న పాత పేపర్ గుర్తింపు కార్డులు, పాస్‌లు, పర్మిట్ల స్థానంలో పరస్పరం పనిచేసే అత్యాధునిక స్మార్ట్ కార్డులను అమలు చేయనున్నారు. ఈ కొనుగోలులో 98 శాతం దేశీయ పరిశ్రమల నుంచే సేకరించనున్నట్లు రక్షణ శాఖ స్పష్టం చేసింది. తద్వారా 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి మరింత ఊతమిస్తుందని వెల్లడించింది.

## అసెంబ్లీ వద్ద రచ్చ..

తీసుకున్నారు. అసెంబ్లీలోకి నల్ల టీషర్టులతో వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు చెప్పడంతో హరీశ్‌రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పోలీసుల తీరుకు నిరసనగా హరీశ్‌రావు బ్లాక్ టీషర్ట్ విప్పి బనియన్‌తో అసెంబ్లీలోకి వెళ్లేందుకు ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్ సహా పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా ఇదే విధంగా టీషర్టులు విప్పి నిరసన తెలిపారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. అసెంబ్లీ మెయిన్ గేటు వద్ద హరీశ్‌రావును అరెస్ట్ చేయడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలోనే నల్ల టీషర్ట్ ధరించి అసెంబ్లీకి రావడంపై పోలీసులు అభ్యంతరం చెప్పడాన్ని హరీశ్‌రావు ప్రశ్నించారు. రాహుల్ గాంధీ టీషర్ట్ ధరించి పార్లమెంట్‌కు వెళ్తే తప్పు లేనప్పుడు.. తాము నల్ల టీషర్టులు వేసుకుని నిరసన తెలపడం ఎందుకు తప్పని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం తమ నిరసనను అడ్డుకుంటోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.

ఇక.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్.. పోలీసుల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పోలీసులు డ్యూటీ చేయండి, కానీ అతి చేయకండి అంటూ వ్యాఖ్యలు చేశారు. 2 ఏళ్లలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని.. వార్నింగ్ ఇచ్చారు. పోలీసులతో వాగ్వాదంలో తనకు అయిన గాయాలను.. మీడియాకు కేటీఆర్ చూపించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. మరోవైపు.. అసెంబ్లీ మెయిన్ గేటు వద్ద చోటుచేసుకున్న పరిణామాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు తమతో అమానుషంగా ప్రవర్తించారని ఆరోపించారు. తన చీర పట్టుకుని లాగేశారని.. బూటు కాళ్లతో తొక్కారని ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల కూడా పోలీసులు తీరును మార్చుకోవాలని ఆమె మండిపడ్డారు. మరోవైపు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి అసెంబ్లీ మెయిన్ గేటు వద్ద అస్వస్థతకు గురై కిందపడిపోయారు. కొద్దిసేపు ఆయన స్పృహ కోల్పోయినట్లు బీఆర్ఎస్ నేతలు తెలిపారు. దీంతో అక్కడ ఉన్న పార్టీ నేతలు, కార్యకర్తల్లో ఆందోళన నెలకొంది. ఆయన తన కాలికి అయిన గాయాన్ని కూడా మీడియాకు చూపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్న నేపథ్యంలో ఇచ్చిన హామీల అమలు తీరును ప్రశ్నించేందుకు నల్ల దుస్తులతో అసెంబ్లీకి వచ్చినట్లు బీఆర్ఎస్ సభ్యులు తెలిపారు. ఇటీవల రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైన 22ఏ భూముల అంశాన్ని కూడా సభలో ప్రధానంగా ప్రస్తావించేందుకు ఆ పార్టీ సిద్ధమైంది.

మరోవైపు అసెంబ్లీ వద్దకు వచ్చిన బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలతో పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది అనుచితంగా ప్రవర్తించారని హరీష్ రావు ఆరోపించారు. సునీతా లక్ష్మారెడ్డి చీర లాగి దారుణంగా ప్రవర్తించారని అన్నారు. మంత్రిగా సేవలు అందించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని సైతం జుట్టు పట్టి లాగడం మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలుపుతుందని ఎద్దేవా చేశారు. అక్కాచెల్లెమ్మలతో ఇంత దుర్మార్గంగా ప్రవర్తించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు పిలుపునిచ్చినట్లు హరీష్ రావు తెలిపారు. మేం సభలో లేని సమయంలో ప్రధాన ప్రతిపక్షం లేకుండా వివాదాస్పద 22 ఏ నిషేధిత భూముల అంశంపై చర్చ జరపడం సరికాదన్నారు. తాము చేసేది తప్పు కాదంటే, ఎలాంటి అవినీతి, అక్రమాలు జరగలేదని భావిస్తే బీఆర్ఎస్ సభ్యులు సభకు వచ్చినప్పుడు చర్చ జరగపాలని హరీష్ రావు ప్రభుత్వానికి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నిస్తామన్న భయంతో మేం లేని సమయం చూసి సభలో చర్చిస్తున్నారు. ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే కనుక మేం సభకు వచ్చినప్పుడు కీలకమైన నిషేధిత భూముల అంశంపై చర్చ జరగాలని ప్రభుత్వానికి హరీష్ రావు సూచించారు. పోలీసుల తోపులాటలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతికి, నుదిటికి గాయాలైనట్లు తెలుస్తోంది. మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీశ్ రెడ్డి కిందపడిపోయారు. తమను పోలీసులు అడ్డుకోవడంతో అసెంబ్లీ గేటు వద్ద హరీష్ రావు తన చొక్కా విప్పేశారు. నల్ల టీషర్టుతో లోపలికి అనుమతించకపోవడంతో హరీష్ రావు బనియన్‌తో నిరసన తెలుపగా, ఆయనతో పాటు వేముల ప్రశాంత్ రెడ్డి, కల్వకుంట్ల సంజయ్ సహా పలువురు నేతలను పోలీసులు అరెస్ట్ చేసి తెలంగాణ భవన్‌కు తరలించారు. అసెంబ్లీలోకి వెళ్లకుండా పోలీసులు తమపై అమానుషంగా ప్రవర్తించారని పార్టీ నేతలు ఆరోపించారు. మరోవైపు, మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు అత్యంత దుర్మార్గంగా ప్రవర్తించారని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు.

# హైలెవల్ వంతెన నిర్మాణానికి 6.60 కోట్ల పరిపాలనా అనుమతులు

- హుజురాబాద్ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిరంతరం కృషి.
- ప్రజలకు సౌకర్యాలైన రోడ్లు వంతెనలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ప్రజా ప్రభుత్వం
- రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ బీసీ శాఖ మంత్రి కొన్న ప్రభాకర్




కరీంనగర్/హుజురాబాద్/, సెప్టెంబర్ 07/అక్షరం న్యూస్: హుజురాబాద్ - సుందరగిరి రహదారిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి రూ.6.60 కోట్ల పరిపాలనా అనుమతులు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ వంతెన నిర్మాణంతో పరిసర గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. హుస్నాబాద్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల ప్రజలు హుజురాబాద్ కి వెళ్ళే మార్గంలో ఎదురవుతున్న ఇబ్బందులు హైలెవల్ వంతెన మంజూరుతో తీరనున్నాయని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు రవాణా సౌకర్యాల మెరుగుదలకు మరో కీలక ముందడుగు పడిందని ఆయన ఆకాంక్షించారు. హుజురాబాద్ - సుందరగిరి రహదారిపై కిలోమీటర్ 10/0-2 వద్ద 10 మీటర్ల వెడల్పుతో హైలెవల్ వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.6.60 కోట్ల పరిపాలనా అనుమతి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని మంత్రి వెల్లడించారు. జిల్లా ప్రధాన రహదారుల ప్రణాళిక 2026-27 కింద ఈ నిధులను కేటాయిస్తూ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 474, తేదీ 07-09-2026 ద్వారా పరిపాలనా అనుమతి లభించింది. ఈ హైలెవల్ వంతెన నిర్మాణంతో పరిసర గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో రాకపోకలకు ఎదురయ్యే ఇబ్బందులు తగ్గడంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, విద్యార్థులు, ఉద్యోగుల ప్రయాణానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా రహదారులు, వంతెనల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైలెవల్ వంతెన మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి పట్ల, చాలా దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న హైలెవల్ వంతెన మంజూరు పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ హామీలు అమలు చేయాలి

- అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించాలి.. ఎమ్మార్వో కు వినతిపత్రం



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. సోమవారం రామగుండం ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సహాయం, తులం బంగారం, స్కూటీ, రైతులకు రైతు భరోసా, పంటలకు బోనస్, రైతు కూలీలకు రూ. 12 వేల సాయం, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు, నిరుద్యోగులకు భృతి, ఉద్యోగాలు, ఉద్యోగాల వార్షిక నియామక పట్టిక అమలు చేయాలని కోరారు. విద్యార్థులకు విద్యా భరోసా కల్పించి, పెండింగ్ ఫీజు బకాయిలు చెల్లించాలని, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, బీడీ కార్మికులకు రూ. 4 వేల పింఛన్, ఆటో కార్మికులకు ఏడాదికి రూ. 12 వేల సాయం అందించాలని డిమాండ్ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, విద్యార్థి, యువజన, రైతు వర్గాలకు ఇచ్చిన డిక్లరేషన్లను అమలు చేయాలని కోరారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య సమస్యలను వెంటనే పరిష్కరించాలని, హామీల అమలు కోసం ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టడం ఆపాలని కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వ్యాల హరీష్ రెడ్డి, మూల విజయ రెడ్డి, సమ్మయ్య, మారుతి, ఈదునూరి శ్రీకాంత్, ఈదునూరి అశోక్, రమేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాల సలహా మండలిలో సీఐటీయూకు ప్రాతినిధ్యం కల్పించాలి



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : కేంద్ర కనీస వేతనాల సలహా మండలిలో సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ వంటి కేంద్ర కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించకపోవడాన్ని నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ఎన్టీపీసీ రెండో గేటు వద్ద కార్మికులు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రామగుండం పారిశ్రామిక కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఐదు సంవత్సరాలకు ఒకసారి సవరించాల్సిన కనీస వేతనాల జీవో గడువు ముగిసి నాలుగు సంవత్సరాలు దాటినా వేతనాలను సవరించకుండా కేంద్ర ప్రభుత్వం కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తోందని విమర్శించారు. కార్మికుల సమస్యలను ప్రశ్నించే సీఐటీయూకు కనీస వేతనాల సలహా మండలిలో ప్రాతినిధ్యం కల్పించకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. కార్మికులను కట్టు బానిసలుగా మార్చే విధంగా నాలుగు కార్మిక చట్టాలను తీసుకువచ్చి, యజమానులు కార్మికుల శ్రమను దోచుకోవడానికి మరింత స్వేచ్ఛ కల్పిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కనీస వేతనాల సలహా మండలిలో సీఐటీయూకు ప్రాతినిధ్యం కల్పించాలని, కనీస వేతనం రూ. 26 వేలకు నిర్ణయించాలని, పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ జీవోలను వెంటనే విడుదల చేయాలని, నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏం రామాచారి, ఎండీ మీమ్, ఏ. చంద్రమౌళి, కనకయ్య, సుబ్బరాజు, దూట విజయ, నరసయ్య, చందు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా తులసిరామ్ గౌడ్

- సన్మానించిన బేగంపేట్ గ్రామ ఉపసర్పంచ్ గ్రామ కాంగ్రెస్ నాయకులు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 07 అక్షరం న్యూస్


రామగిరి మండల కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా కోరకొప్పుల తులసిరామ్ గౌడ్ నియమితులయ్యారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ తులసిరామ్ గౌడ్‌ను రామగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా నూతన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తులసిరామ్ గౌడ్‌ను సోమవారం బేగంపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన బాధ్యతలు చేపట్టిన తులసిరామ్ గౌడ్‌కు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేగంపేట గ్రామ ఉపసర్పంచ్ సందేల రేణుక కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు కలవల శంకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదరి కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తీగల రాయమల్లు, లక్కర్తి మల్లయ్య, బొజ్జ శ్రీనివాస్, బొంతల సదానందం, గోవిందుల కొమురయ్య, కొత్తూరు వాణి మోహన్, సుద్దాల కిరణ్, వార్డు సభ్యులు నేదురు సురేష్, చొప్పరి సంజీవ్, మాధాసి శ్రీనివాస్, అంకతి కుమార్, మాతంగి కుమార్, తల్లపెల్లి రమేష్, బొంతల రవి, తల్లపెల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు కేసుల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: సింగరేణి సంస్థకు సంబంధించిన కోర్టు కేసుల పరిష్కారంలో వేగం పెంచేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని రామగుండం ఏరియా--1 ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ కె. చంద్రశేఖర్ సూచించారు. సోమవారం రామగుండం ఏరియా--1 జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో సింగరేణి న్యాయ విభాగం, హైదరాబాద్ ఆధ్వర్యంలో కోర్టు కేసులపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ విభాగం ఏజీఎం అరవింద్ రావు, ఇన్‌చార్జి జీఎం కె. చంద్రశేఖర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సంస్థకు సంబంధించిన వివిధ కోర్టు కేసుల ప్రస్తుత స్థితి, పురోగతి, తదుపరి న్యాయపరమైన చర్యలు, కేసులకు సంబంధించిన రికార్డులు, వివరాల నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైన చర్యలను సకాలంలో చేపట్టాలని అధికారులకు సూచించారు. కేసులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించడంతో పాటు, సంబంధిత విభాగాల అధికారులు, న్యాయ అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. సంస్థకు సంబంధించిన అవసరమైన పత్రాలు, రికార్డులు, వాస్తవ వివరాలను సకాలంలో న్యాయ విభాగానికి అందించడం ద్వారా కేసుల పరిష్కారంలో వేగం పెంచాలని పేర్కొన్నారు. ప్రతి కేసు పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, తదుపరి విచారణ తేదీలు, కోర్టు ఆదేశాలు, చేపట్టాల్సిన చర్యలను నమోదు చేసుకోవాలని సూచించారు. సంస్థ ప్రయోజనాలను పరిరక్షించే విధంగా న్యాయపరమైన చర్యలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని ఇన్‌చార్జి జీఎం పేర్కొన్నారు. సమావేశంలో సీనియర్ న్యాయ అధికారి అఫ్రిన్ సుల్తానా, సీనియర్ సిబ్బంది అధికారి రెడ్డిమల్ల తిరుపతి, న్యాయ విభాగం అధికారులు అరవింద్ రావు, మెండే మల్లేష్‌తో పాటు రామగుండం--1, రామగుండం--2, రామగుండం--3, భూపాలపల్లి, శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ప్రాంతాలకు చెందిన న్యాయ అధికారులు, సీనియర్ సిబ్బంది అధికారులు, ఎస్టేట్ అధికారులు, సర్వే అధికారులు, కేసు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## 3వ డివిజన్‌లో రహదారి పనులకు శంకుస్థాపన



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్‌లో రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. డివిజన్ కార్పొరేటర్ వడ్లూరి రవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. డివిజన్‌లో రహదారుల అభివృద్ధి ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడంతో పాటు, స్థానికంగా నెలకొన్న రహదారి సమస్యలకు పరిష్కారం లభించనుందని నాయకులు తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## కార్మికులకు రోడ్డు భద్రత, గంజాయి, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై అవగాహన



పెద్దపల్లి జిల్లా / సుల్తానాబాద్/, సెప్టెంబర్ 07 /, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్సై ఆధ్వర్యంలో రైస్ మిల్లులు, ఇటుక బట్టీలు మరియు ఇతర పరిశ్రమల్లో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికులకు రోడ్డు భద్రత, గంజాయి వినియోగం మరియు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైస్ మిల్ సూపర్‌వైజర్లు మరియు యాజమాన్యాల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించడం, అతివేగంగా మరియు నిర్లక్ష్యంగా వాహనాలు నడపక పోవడం, రోడ్డు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండడం వంటి అంశాలపై కార్మికులకు అవగాహన కల్పించారు. అలాగే మద్యం సేవించి లేదా గంజాయి వంటి మత్తు పదార్థాలు తీసుకుని వాహనాలు నడపడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలు, ప్రాణనష్టం, చట్టపరమైన పరిణామాల గురించి వివరించారు. ఎవరూ మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, డ్రంక్ అండ్ డ్రైవ్, మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉండి సురక్షిత సమాజ నిర్మాణానికి సహకరించాలని సుల్తానాబాద్ సీఐ, ఎస్ఐ కోరారు. అదేవిధంగా రైస్ మిల్ సూపర్‌వైజర్లు మరియు యాజమాన్యాలు తమ వద్ద పనిచేస్తున్న కార్మికులకు రోడ్డు భద్రతా నియమాలు, మత్తు పదార్థాల దుష్ప్రభావాలు మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలపై నిరంతరం అవగాహన కల్పించాలని పోలీసులు కోరారు. సురక్షితమైన ప్రయాణం -- ప్రమాద రహిత సమాజం లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సుల్తానాబాద్ సీ.ఐ రంజిత్ రావు , ఎస్సై చంద్ర కుమారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు

- సర్పంచ్ గజ్జెల సృజన రమేష్...



ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎన్‌పీటీసీఎల్ జిల్లా సూపరింటెండెంట్ సోమవారం భీమదేవరపల్లి మండలంలోనివంగర గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గజ్జెల సృజన రమేష్ గ్రామంలో నెలకొన్న పలు విద్యుత్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు లూజ్ పోల్స్, విద్యుత్ వైర్ల సమస్యలు ఉన్నాయని సర్పంచ్ వివరించారు. అదేవిధంగా కొత్త విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాల్సిన అవసరం స్ట్రీట్ లైట్ల నిర్వహణకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా సూపరింటెండెంట్ హామీ ఇచ్చారు. గ్రామంలో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు చేపడతామని సర్పంచ్ గజ్జెల సృజన రమేష్ తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేష్ సతీష్ పాల్గొన్నారు



## గట్లనర్సింగాపూర్ పంచాయతీ స్థలం పంచాయతీకే కేటాయించాలి

- కలెక్టర్‌కు సర్పంచ్ బొల్లంపల్లి అజయ్‌కుమార్ వినతి...



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 07/అక్షరం న్యూస్:- గట్లనర్సింగాపూర్ గ్రామపంచాయతీకి సంబంధించిన ఆరు గుంటల స్థలాన్ని గ్రామపంచాయతీ అవసరాలకే కేటాయించి. సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్‌కుమార్ సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామపంచాయతీకి చెందిన ఆరు గుంటల స్థలానికి సంబంధించిన సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామపంచాయతీ అభివృద్ధి, ప్రజా అవసరాలకు ఉపయోగపడే విధంగా సదరు స్థలాన్ని పంచాయతీకే కేటాయించాలని కోరారు. సమస్యను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి. సంబంధిత అధికారులను ఆదేశించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ బొడిగె శ్రీనివాస్, వార్డు సభ్యులు బొల్లంపల్లి రాజయ్య, కాసనగొట్టు సాయిరాం, అంగిడి చంద్రబాబు, బొల్లంపల్లి సుశాంత్, చల్లూరి సాయికృష్ణ పాల్గొన్నారు

## ఆత్మ డివిజన్ చైర్మన్ల ఏర్పాటు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)సెప్టెంబరు 07: జిల్లాలో పెండింగ్లో ఉన్న ఆత్మ(అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనెజ్మెంట్ ఏజెన్సీ) డివిజన్ చైర్మన్ల ఏర్పాటు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మండలి రైతు సభ్యుడు మంతపురి యాదగిరి సోమవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ జనగామతో పాటు స్టేషన్ఘనేపూర్ డివిజన్లలో ఆత్మ చైర్మన్ల ఏర్పాటు ప్రక్రియ ఇప్పటీ వరకు పెండింగ్లోనే ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకరాగా, స్పందింన కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారిని పిలిచి జనగామ, స్టేషన్ ఘనాపూర్ డివిజన్లలో ఆత్మ చైర్మన్ల ఏర్పాటు ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆత్మ కమిటీలఏర్పాటు ద్వారా రైతుల భాగస్వామ్యంతో వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి అవకాశం కలుగుతుందని అన్నారు.

## అక్రమ అరెస్టులతో ప్రజా పోరాటాన్ని అణచలేరు

- ఒబీజేపీ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి






జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ బీజేపీ చేపట్టిన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణిని పోలీసులు అరెస్ట్ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పిలుపు మేరకు సోమవారం అసెంబ్లీ ముట్టడికి హాజరైన ఆమెను అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద అదుపులోకి తీసుకుని అనంతరం మాదన్నపేట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతును అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తే అది ఎన్నటికీ సాధ్యం కాదన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా పోరాడుతున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేయడం, నిర్బంధించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. “అరెస్టులు, నిర్బంధాలతో మా పోరాటాన్ని ఆపలేరు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుంది. ప్రజల తరఫున ప్రశ్నించే మా గొంతును ఎవరూ అణచివేయలేరు” అని ఆమె స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు

# క్రీడా పోటీల్లో పానుగోడు విద్యార్థుల ప్రభంజనం





సూర్యాపేట/ గరిడేపల్లి, సెప్టెంబర్ 7, అక్షరం న్యూస్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పానుగోడులో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో పానుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. వాలీబాల్ అండర్-14, అండర్-17 బాలుర విభాగాల్లో ప్రథమ బహుమతులు సాధించగా, బాలికల రెండు విభాగాల్లో ద్వితీయ స్థానాలు దక్కించుకున్నారు. అండర్-17 కబడ్డీ బాలుర విభాగంలో ప్రథమ బహుమతి, బాలికల విభాగంలో ద్వితీయ బహుమతి సాధించారు. పాఠశాల క్రీడా ఉపాధ్యాయుడు రాంప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులు క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకుంటున్నారని ప్రధానోపాధ్యాయురాలు నర్స కుమారి తెలిపారు. క్రీడా పోటీల నిర్వహణకు ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయుడు సి. హెచ్. వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు మేకల సందీప్, బస్వ కోటేశ్వరరావు, పోకల సుధాకర్, పురుషోత్తం, వై. కృష్ణారెడ్డి ఆర్థిక సహకారం అందించారు. క్రీడా పోటీలను మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు డి. నాగమణి, సర్పంచ్ కటకం వేణు ప్రారంభించారు. విద్యార్థుల విజయంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

# అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాడికి నిరసన...





సూర్యాపేట/నేరేడుచర్ల, సెప్టెంబర్ 7:అక్షరం న్యూస్

అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాడిని నిరసిస్తూ హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నేరేడుచర్ల మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, డీసీసీబీ మాజీ డైరెక్టర్, 3వ వార్డు కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ జడ్పీటీసీ అన్నపురెడ్డి నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, యల్లబోయిన లింగయ్య యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు నాగండ్ల శ్రీధర్, ఇంజమూరి యశోద రాములు, చిత్తలూరి సైదులు, వస్కుల సుదర్శన్, కౌన్సిలర్ ఎండీ షాహిన్ హుస్సేన్, గుర్రం మార్కండేయ, పాల్వాయి కృష్ణమూర్తి, మాజీ కౌన్సిలర్ సాయి, రామస్వామి, రామ్‌రెడ్డి, గంట చిన్నమల్లారెడ్డి, అంబటి నాగయ్య, పల్లెపంగు నాగరాజు, నందిపాటి గురవయ్య, ఎల్ఐసీ సైదిరెడ్డి, పార్థనబోయిన నాగరాజు, లకుమల్ల రవీందర్, లంకేపల్లి నాగార్జున, శ్రీనివాస్, బాలు నాయక్, అనంతు రాంబాబు, పట్టేపురం వెంకటేశ్వర్లు, పోలగాని భరత్‌గౌడ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో కొత్త సెంట్రల్ హాల్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రితో పాటు రామగుండం ఎమ్మెల్యే



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: తెలంగాణ శాసనసభ ప్రాంగణంలో నూతనంగా రూపుదిద్దుకున్న సెంట్రల్ హాల్‌ను సభా నాయకుడు, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు పేరుతో నామకరణం చేసిన ఈ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో పాటు మంత్రులు, ప్రభుత్వ విప్‌లు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గౌరవ సభ్యులతో కలిసి నిర్వహించిన అల్పాహార కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. మాజీ స్పీకర్ శ్రీపాదరావు సేవలను స్మరించుకుంటూ ఆయన పేరుతో సెంట్రల్ హాల్‌కు నామకరణం చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



## టిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల అక్రమ అరెస్టులపై గోదావరిఖనిలో ధర్నా



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనా వైఫల్యాలను ఎండగడుతూ, ప్రజా సమస్యలపై గొంతు విప్పేందుకు అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్), మాజీ మంత్రి తనీరు హరీష్‌రావులతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకుని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తీవ్రంగా ఖండించారు. మహిళా ప్రజాప్రతినిధులైన సునీతా లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ ఆయన నాయకత్వంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల దాడి చేశారు. తెలంగాణ ప్రజల గొంతుకై వేయి రోజుల కాంగ్రెస్ దుర్మార్గపు పాలనపై బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీలో ఎక్కడ నిలదీస్తారోననే వణుకుతోనే సీఎం రేవంత్‌రెడ్డి పోలీసులను అడ్డుపెట్టుకుని డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని దుయ్యబట్టారు. అసెంబ్లీలో కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్యాలను ఎండగడతారనే భయంతోనే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, ఇతర ప్రజాప్రతినిధులను అసెంబ్లీ గేటు వద్దే పోలీసులు దాడి చేసి అడ్డుకున్నారని మండిపడ్డారు. మహిళా ఎమ్మెల్యేలని కూడా చూడకుండా పోలీసులతో చిత్రహింసలకు గురిచేయడం ఈ ప్రభుత్వ అహంకారానికి, అణచివేత ధోరణికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మూల విజయా రెడ్డి, హరీష్ రెడ్డి, కౌశిక్ హరి, మాదాసు రామ్మూర్తి, మేకల సమ్మయ్య యాదవ్,దేవరాజు, బొడ్డు రవి, జేవి రాజు, పద్మజ, తౌకల రమేష్, మందల కిషన్ రెడ్డి, బొడిపల్లి శ్రీనివాస్, దుమ్మేటి వాసు, చింటూ, శ్రావణ్, శ్రీకాంత్,వేణు తదితరులు పాల్గొన్నారు.

## శాసన సభ స్పీకర్ పై అనుచిత వాక్యాలు చేసిన ఎమ్మెల్సీ ను భర్తరఫ్ చేయాలి



మద్నూర్ / సెప్టెంబర్ 07 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

తెలంగాణ రాష్ట్ర శాసన సభ స్పీకర్ పై అనుచిత వాక్యాలు చేసిన ఎమ్మెల్సీ ను తక్షణమే భర్తరఫ్ చేయాలని మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరస్ వార్ సాయిలు ఖండించడం జరిగింది . ఈ రోజు బి. ఆర్. ఎస్. ప్రభుత్వం గత 10 సంవత్సరాల పాలన ప్రజలకు మోసం చేస్తూ శాసన సభ స్పీకర్ పైనే అలాంటి వాక్యాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అయన ఉన్నటువంటి ఎమ్మెల్సి పదవిని రద్దు చేయాలని కోరారు. లేకుంటే దళిత స్పీకర్ పై అనుచిత వాక్యాలు చేసిన మధు పై చర్యలు తీస్కోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా దళితులతో కలిసి ఉద్యోమాలు, నిరసనలు చెప్పాడుతామని తెలిపారు. బి. ఆర్. ఎస్. నాయకులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన మింగుడు పడటం లేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు 2 లక్షల రూపాయల రుణ మాఫీ, ప్రకతి కుటుంబానికి  కరెంటు 200 యూనిట్లు ఉచితం, ఇందిరమ్మ గృహాలు అమలు, అర్హులైన ప్రతి పేదవానికి నూతన రేషన్ కార్డుల పంపిణీ తదితర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు బి ఆర్ ఎస్ పార్టీ వాళ్లకు మింగుడు పడటం లేదని తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు  చూడ బుద్ది కాక తిన్నది అరగక లేనిపోని అపోహలు శృష్టిస్తూ, దళిత స్పీకర్ ను అవమాన పడే విధంగా అనుచిత వాక్యాలు చేయడం విడ్డురం అని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దళితులు ఉద్యోమాలుగా ఏర్పడి నిరసనలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఖండనలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరస్ వార్ సాయిలు, మీర్జాపూర్ ఆలయ కమిటీ చైర్మన్ యువ నాయకుడు రామ్ పటేల్, సీనియర్ దళిత నాయకుడు తుకారం ( షేకపూర్ - సర్పంచ్ ), గడ్డి లక్ష్మణ్ ( హాండే కేలూరు - సర్పంచ్ ), దత్తు ( అంతపూర్ సర్పంచ్ ), ప్రకాష్ సూర్య వంశీ ( చిన్న తడుగుర్ ) తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ పండుగలు భక్తి భావం తో జరుపుకోవాలి ఎస్ ఐ మోహన్ రెడ్డి



మద్నూర్ / సెప్టెంబర్ 07 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ కేంద్రంలోని రైతు వేదికల్లో ఉమ్మడి మండలాల వినాయక చవితి పండుగ పీస్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో మద్నూర్ ఎస్. ఐ మోహన్ రెడ్డి,ఉమ్మడి మండలాల  తహసీల్దార్లు  ముజీబ్, రంజిత్ కుమార్ , డిప్యూటీ తహసీల్దార్ శివ రామ కృష్ణ, ఉమ్మడి మండలాల గణేష్ మండపాల నిర్వాహకులు ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశం లో ఎస్ ఐ మోహన్ రెడ్డి గణేష్ పండుగ యొక్క నియమాలు, నిబంధనలు తెలియజేశారు. గణేష్ పండుగ ప్రతి ఒక్కరు భక్తి భావం తో నిర్వహించుకోవాలని కోరారు. ఎలాంటి అవంచనియా సంఘటనలు జరగకుండా ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా దైవ భక్తితో పండుగ నిర్వహించుకోవాలని కోరారు. డిజే లకు అనుమతి లేదని తెలిపారు.ఈ సందర్భంగా వినాయక మండపాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పండుగను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో నిర్వహించాలని సూచించారు. మండపాల వద్ద భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు విద్యుత్, పార్కింగ్, ట్రాఫిక్ తదితర అంశాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.వినాయక విగ్రహాల నిమజ్జనం సమయంలో పోలీసుల సూచనలు పాటించాలని, ఊరేగింపుల్లో డీజేలకు అనుమతి లేదని  అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా నిబంధనల ప్రకారం వ్యవహరించాలని సూచించారు. యువత, నిర్వాహకులు సంయమనం పాటిస్తూ శాంతిభద్రతలకు సహకరించాలని కోరారు.మద్నూర్--డోంగ్లీ ఉమ్మడి మండలాల ప్రజలు వినాయక చవితి వేడుకలను ఐక్యత, సోదరభావం, ప్రశాంత వాతావరణంలో జరుపుకొని అధికారులకు సహకరించాలని పీస్ కమిటీ సభ్యులు కోరారు.శాంతియుత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించేందుకు అందరూ సహకరించాలని అధికారులు సూచించారు.ఈ పీస్ కమిటీ సమావేశం లో ఉమ్మడి మండలాల గణేష్ మండపం నిర్వాహకులు, ప్రతినిధులు,  యువత, అన్ని వర్గాల వారు పాల్గొన్నారు.

## స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పై చర్యలు తీసుకోవాలి... వొడితల ప్రణవ్..



కరీంనగర్ / హుజురాబాద్/ సెప్టెంబర్ 07/ అక్షరం న్యూస్:

అసెంబ్లీ సాక్షిగా ఉన్నత పదవిలో ఉన్న స్పీకర్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలకు బిఆర్ఎస్ పార్టీ క్షమాపణ చెప్పి వెంటనే మధుపై చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు.సోమవారం ఆయన కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు.ఒక దళిత స్పీకర్ పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని,ఆనాడు దళిత ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్పుడు అదే దళిత జాతికి చెందిన బిడ్డ స్పీకర్ అవడం పట్ల జీర్ణించుకోలేకపోతున్నారనీ మండిపడ్డారు.ప్రజాస్వామ్యానికి ఇదొక చీకటి దినమని,ప్రజల సమస్యలపై చర్చించాల్సిన వారు సభ వెలుపల ఇలా దుర్భాషలాడడం,పదేళ్లు రాష్ట్రాన్ని లూటీ చేసి,ప్రజల సమస్యలు పరిష్కరించకుండా,ప్రతిపక్షంలో కూడా అదే రీతిన వ్యవహరించడం బిఆర్ఎస్ పార్టీకే చెందిందని అన్నారు.ఇలాంటి వ్యాఖ్యలపై ఉపేక్షించేదిలేదని మధుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

# సైబర్ నేరాల కట్టడిలో సైబర్ వారియర్స్ కీలక పాత్ర





- **సీపీ అంబర్ కిశోర్ ఝా**

జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సైబర్ మోసాల బారిన పడిన బాధితులకు పోలీసు శాఖ అండగా ఉంటుందని,వారు కోల్పోయిన డబ్బును తిరిగి రికవరీ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో  సోమవారం కమిషనరేట్ పరిధిలోని సైబర్ వారియర్స్‌తో సీపీ అంబర్ కిశోర్ ఝా, టీజీసీఎస్‌బీ ఎస్పీ సాయి శ్రీ ముఖ్య అతిథులుగా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా టీజీసీఎస్‌బీ ఎస్పీ సాయి శ్రీ మాట్లాడుతూ,సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సైబర్ వారియర్స్ తమ పరిధిలోని సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.సైబర్ నేరాల స్వభావం, నేరస్తుల కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులు,ముఠాలపై అవసరమైన సమాచారాన్ని సేకరించి,సంబంధిత అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆదేశించారు.వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే ప్రతి గణేష్ మండపంలో టీజీసీఎస్‌బీ విడుదల చేసిన సైబర్ అవగాహన పోస్టర్లను తప్పనిసరిగా ప్రదర్శించి,ప్రజలకు సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ప్రజలకు మరింత చేరువయ్యేలా సైబర్ అవగాహన కార్యక్రమాలను అధిక సంఖ్యలో నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా,సైట్రెయిన్ (జమతీఖఅఅ) మరియు సైబర్ శిక్షణకు సంబంధించిన దరఖాస్తులో అందుబాటులో ఉన్న శిక్షణా కార్యక్రమాలను సైబర్ వారియర్స్ అందరూ తప్పనిసరిగా హాజరై, సైబర్ నేరాల నివారణ,దర్యాప్తు, తాజా సైబర్ నేరాల ధోరణులపై తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.+=వీ, వీ=వీ, సమన్వయ పోర్టల్, చీజ౯ా పోర్టల్,ఎఖూ×చీజుకు సంబంధించిన కేసులు, ఫిర్యాదులపై ఎలాంటి పెండెన్సీ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు, ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని, సంబంధిత పోర్టల్లలో పెండెన్సీని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత సమయంలో అవసరమైన చర్యలను పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రతి సైబర్ వారియర్ సైబర్ నేరాల నివారణ,ప్రజల్లో అవగాహన కల్పించడం, పెండెన్సీని పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ సందర్భంగా సీపీ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ, బాధితుల ఫిర్యాదులపై వెంటనే స్పందించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.సైబర్ నేరాల నుంచి ప్రజలను రక్షించడంలో సైబర్ వారియర్స్ పాత్ర అత్యంత కీలకమని తెలిపారు.ఫస్ట్ రెస్పాండర్స్‌గా తక్షణమే స్పందించేలా అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.సైబర్ నేరాల దర్యాప్తు,నివారణకు ప్రత్యేక శిక్షణ అవసరమైతే ముందుకు రావాలని, అవసరమైన శిక్షణ, ప్రోత్సాహకాలు, పూర్తి సహకారం అందించేందుకు పోలీసు శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు.సైబర్ వారియర్స్ తమ ప్రధాన విధులపై దృష్టి సారించేలా అనవసరమైన పనిభారం, అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు."అన్నింటికంటే ముఖ్యమైనది మీ సుముఖత.మీరు ఒక అడుగు ముందుకు వస్తే, మీకు సహకరించేందుకు మేము పది అడుగులు ముందుకు వస్తాం" అని సీపీ తెలిపారు. సైబర్ నేరాలపై సమర్థవంతంగా పోరాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.నిందితులు, బాధితుల ఖాతాల వివరాలు, సంబంధిత లింకులను కచ్చితంగా నమోదు చేయాలని సైబర్ వారియర్స్‌ను ఆదేశించారు. బ్యాంకు, న్యాయస్థాన అధికారులతో సమన్వయంతో పనిచేసి త్వరగా ఉత్తర్వులు వచ్చేలా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీజీసీఎస్‌బీ ఎస్పీ సాయిశ్రీ,సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డీఎస్పీ వెంకటరంగా రెడ్డి, రాణా ప్రతాప్ సీఐ,పోలీస్ కమిషనర్ సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్,మారుతి, క్రాంతి ఎస్ఐలు,సీసీ సందీప్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# బోధనా రంగంలో ప్రతిభకు పట్టం.. ఉత్తమ లెక్చరర్లకు సన్మానం...





- **అవార్డుల పంట.. అధ్యాపకులకు ఘన గౌరవం..**

సూర్యాపేట,టౌన్ సెప్టెంబర్ 7: అక్షరం న్యూస్

ప్రభుత్వ జూనియర్ కళాశాల సూర్యాపేటలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ అధ్యాపకులుగా ఎంపికైన లెక్చరర్లను కళాశాల విద్యార్థులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ పేరుమాళ్ల యాదయ్య అధ్యక్షతన సోమవారం ఈ కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ లెక్చరర్‌గా ఎంపికైన బి. వాసుతో పాటు జిల్లా స్థాయిలో ఉత్తమ అధ్యాపకులుగా అవార్డులు అందుకున్న పి. యాదయ్య, వి.డి.ఎస్. ప్రసాద్, ఎస్.కె. బషీర్ ఉన్నిసా బేగం, ఆర్. గురవయ్య, జి. సైదులు, జి. నవీన్ కుమార్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారి విద్యా సేవలను కొనియాడుతూ అభినందనలు తెలిపారు.అలాగే కళాశాలలోని బోధన, బోధనేతర సిబ్బందిని ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి యువత ముందుకు రావడం అభినందనీయం

- **మాజీ జెడ్పీటీసీ లింగాల**



జనగామ జిల్లా/ రఘునాథపల్లి( అక్షరం న్యూస్) సెప్టెంబర్ 07:

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని మాజీ జెడ్పీటీసీ లింగాల జగదీష్ చందర్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపూర్ హైస్కూల్ విద్యార్థులకు చింత మహేష్, పయ్యావుల రఘుపతి తమ సొంత ఖర్చులతో నోట్‌బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లింగాల జగదీష్ చందర్ రెడ్డి విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు దాతలు, యువత ముందుకు రావడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందించడం ద్వారా వారి చదువుకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోకల శ్రీనివాస్ఉప సర్పంచ్ చింత నరేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్ రెడ్డి, మేడిపల్లి నరేష్ ,కొమురెల్లి , విరోజీ, పర్వతాలు,ఉపాధ్యాయులువిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌పీవీ టీకాతో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు రక్షణ

- **వైద్యాధికారిడాక్టర్ రుబీనా..**



హనుమకొండ జిల్లా/ భీమదేవరపల్లి/ సెప్టెంబర్ 07/ అక్షరం న్యూస్:-

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్)ను నివారించడంలో హెచ్‌పీవీ టీకా ఎంతో కీలకమని డాక్టర్ రుబీనా తెలిపారు. భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింహాపూర్ జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో సోమవారం హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మందికి హెచ్‌పీవీ టీకాలు వేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రుబీనా మాట్లాడుతూ.. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను ముందస్తుగా నివారించేందుకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వైద్యుల సూచనల మేరకు సరైన వయస్సులో హెచ్‌పీవీ టీకాలు వేయించి. భవిష్యత్తులో ఈ వ్యాధి బారినపడకుండా రక్షణ కల్పించాలని సూచించారు.కార్యక్రమంలో డాక్టర్ రహమాన్, సూపర్‌వైజర్ వాణి, నర్సింగ్ ఆఫీసర్ రాధిక, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు" కొలిపాక"కు ఘనంగాసన్మానం...



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) సెప్టెంబరు 07: రఘునాథపల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయిన కంచనపల్లి గ్రామానికి చెందిన కొలిపాక మల్లేష్ తో పాటు మండల కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎన్నికయిన కడుదుల హరినాథ్ ను కంచనపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మానిత గ్రహీత మల్లేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపితానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు కార్యక్రమంలో సర్పంచ్ గొంగళ్ల అబ్రహాం, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పర్శ సిద్దేశ్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వల్లాల పురుషోత్తం, రంగోజు ఈశ్వరయ్య, లోనే రవిందర్, ఓరుగంటి మనోహర్, కేమిడి రాజు, ఏలియా తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అపర్ణకు సత్కారం




హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి, సెప్టెంబర్ 07/అక్షరం న్యూస్:-

భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయురాలు కొండపాముల అపర్ణ ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు అందుకున్నారు. హనుమకొండ అన్-ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (హడుప్సా) ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఆమెకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. హడుప్సా జిల్లా అధ్యక్షుడు బుచ్చిబాబు, జనరల్ సెక్రటరీ సంతోష్ రెడ్డి, ట్రెజరర్ దేవరుప్పుల శంకర్, ముఖ్య సలహాదారు వర్ధమాన్ జనార్ధన్ చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును స్వీకరించారు. విద్యాబోధనలో ఆమె కనబరుస్తున్న ప్రతిభకు గుర్తింపుగా ఈ పురస్కారం దక్కడం పట్ల పాఠశాల చైర్మన్, కరస్పాండెంట్ కాశిరెడ్డి ఆదిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది అపర్ణకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

- అక్రమ అరెస్టులను నిరసిస్తూ ధర్నా రాస్తారోకో..
- కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్యాలపై భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు..



హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి/ సెప్టెంబర్ 07/అక్షరం న్యూస్:-

హైదరాబాద్ అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు సహా ప్రజాప్రతినిధులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ భీమదేవరపల్లిమండల ములకనూరులోని సోమవారం అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున నిరసన చేపట్టాయి. పార్టీ శ్రేణులు, నాయకులు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించడంతో ఇరువైపులా భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ సందర్భంగా మాజీ జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాల వేళ కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల ప్రజా వ్యతిరేక పాలనను ఇచ్చిన హామీల విస్మరణను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కేందుకు రేవంత్ ప్రభుత్వం యత్నిస్తోందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై లాఠీలు ఝుళిపించి. అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని ధ్వజమెత్తారు. 100 రోజుల్లో నెరవేరుస్తామన్న ఆరు గ్యారెంటీలు ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలను వెయ్యి రోజులు గడిచినా అమలు చేయకుండా ప్రజలను దగా చేశారని విమర్శించారు. పోలీసుల నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని ప్రజల పక్షాన పోరాడుతున్న కేటీఆర్ హరీష్ రావులకు ప్రజలే అండగా నిలుస్తారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, గ్రామ శాఖల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా వాణిలో మాజీ ఎమ్మెల్యే షిండే ప్రభుత్వ వైఫల్యలపై ఫిర్యాదు



మద్నూర్ / సెప్టెంబర్ 07 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండల ప్రజా పరిషద్ కార్యాలయంలో నిర్వహించునటువంటి ప్రజా వాణి కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ప్రభుత్వ వైపల్యలపై ఫిర్యాదు చేయడం జరిగింది. సోమవారం రోజున ఎంపీడీఓ కార్యాలయంలో బి. ఆర్. ఎస్. పార్టీ కార్యకర్తలతో వెళ్లి ప్రజా వాణి లో ఫిర్యాదు చేయడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే షిండే మాట్లాడుతూ ఫిర్యాదులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అమాయక ప్రజలకు లేని పోనీ ఆశలు చూపెట్టి ప్రభుత్వం ఏర్పడిన కూడా వారికి ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం తో ప్రజా వాణి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రజలకు సత్యాలు, అసత్యలు తెలువాలని ప్రజా వాణి కి వెళ్లడం జరిగిందని తెలిపారు. ఎన్నికలప్పుడు కాంగ్రెస్ పార్టీ 420 హామీలు, 15 డిక్రెషన్లు, 6 గ్యారంటీల పేరుతో నమ్మించి ప్రభుత్వాన్ని ఏర్పార్చడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 100 రోజులలో హామీలు అన్ని నేరవేర్చడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులవుతున్న ఇచ్చిన హామిలను రాష్ట్ర ప్రజలను మోసం చేసిన విషయాన్నీ తెలియ జెశారు. అర్హులైన ఆడ బిడ్డలకు నెలకు 2500 రూపాయలు నెలకు, తులం బంగారం, విద్యార్థిని?యులకు స్కూటీ, మహిళలకు రక్షణ కల్పించాలి. రైతులకు ప్రతి పంట సాగు కొరకు రైతు బందు, వారికి అవసరమగు ఎరువులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కల్పించాలని తెలిపారు.నిరోద్యోగులన వారికి నిరోద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ అమలు చేయాలి.విద్యార్థుల యొక్క బకాయి ఫీజులు వెంటనే విడుదల చేయాలి. ఎన్నికలప్పుడు ఇచ్చిన పెన్షనలను పెంచాలి. ఆటో నడిపి జీవనం గడిపే వారికి ప్రభుత్వం తక్షణమే నెలకు 12,000 రూపాయలు అందించాలి.బిసి, ఎస్సి, గిరిజన, మైనారిటీలకు ఇచ్చిన డిక్లరేషన్ అమలు చేసి కాంగ్రెస్ పార్టీ తమ యొక్క చిట్టీశుద్దిని నిరూపించుకోవాలని కోరారు. లేని యెడల గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు ప్రజలకు అవగాహన కల్పించి కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉద్యమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రజా వాణి ఫిర్యాదు కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, పార్టీ ప్రధాన కార్యదర్శి గోవింద్, మాజీ సర్పంచులు దరస్వర్ సురేష్, రాజు పటేల్ ( మాధన్ హిపర్గా ), గఫ్ఫార్ , ప్రదీప్ పటేల్, పాకల్ వార్ విజయ్ కుమార్, రాజేశ్వర్ గౌడ్ ( సుల్తాన్ పేట్ - సర్పంచ్ ), నర్సింలు గౌడ్, కృష్ణ పటేల్ రౌత్వార్, ఉమ్మడి మండలాల బి. ఆర్. ఎస్. నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన సర్పంచ్ బాచవార్ లక్ష్మణ్



మద్నూర్ / సెప్టెంబర్ 07 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

డోంగ్లీ మండలం మాధన్ హిపర్గా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను గ్రామ సర్పంచ్ లక్ష్మణ్ బాచ వార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజానంద్ దేశాయి ఇండ్లను ప్రారంభించడం జరిగింది. సోమవారం రోజున కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా అందించినటువంటి లబ్ది దారులు 1) జ్యోతి హన్మంత్ సిద్ధన్ వార్, 2) జ్యోతి అనిల్ పోశెట్టివార్ వారి యొక్క ఇందిరమ్మ గృహలు ప్రారంభోత్సవం చేయడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. ప్రజా ప్రతినిధులకు లబ్ధిదారులు స్వాగతం పలికి వారికి శాలువా తో సన్మానం చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ లక్ష్మణ్ బాచ వార్, పార్టీ మండల అధ్యక్షుడు గజానంద్ దేశాయి మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం వారి సంక్షేమం కొరకు నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గ్రామాలలో ఇండ్లు లేని నీరు పేదలకు ఇండ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. గత 10 సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో పేదలకు ఒక్క ఇల్లు, ఒక నూతన రేషన్ కార్డు ఇవ్వకుండా కాలయాపన చేసిన విషయాన్నీ తెలియజేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు కృషి స్వభావం తో జుక్కల్ నియోజక వర్గం లోని గ్రామ గ్రామన నూతన ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి అన్ని వర్గాల వారికి లబ్ధిచేకూర్చడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో నూతన ఇందిరమ్మ ఇండ్లు కట్టుకొని ఆ కుటుంబాలు సుఖ సంతోషాలతో జీవించడం జరుగుతుందని తెలిపారు. క్షేత్ర స్థాయిలలో పేదలకు అన్ని వర్గాల వారి అభివృద్ధి కోసం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత తో సంక్షేమ పథకాలు అమలు చేసి లండిచేకూర్చడం జరుగుతుందని తెలిపారు. జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు ప్రత్యక దృష్టితో నియోజక వర్గం అభివృద్ధి మాయంగా ముందంజలో ఉండటం ఖాయం అని తెలిపారు. గ్రామాలలో ఇందిరమ్మ నిర్మాణాలతో గ్రామాలకు మహర్దషా ఏర్పడుతుందని తెలిపారు. ఈ గృహ ప్రవేశ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గజానంద్ దేశాయి, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు లక్ష్మణ్ బాచ వార్, ఉప సర్పంచ్ సరూ బాయి, కాంగ్రెస్ పార్టీ డీసీసీ వైస్ ప్రెసిడెంట్ యునుస్ పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉమాకాంత్ పటేల్ , మొఘ సర్పంచ్ బస్వంత్ పటేల్, దోతి సర్పంచ్ సంగు పటేల్, విలాస్ గైక్వాడ్, మాజీ ఎంపీటీసీ దిన్ దయాల్ ( బాలాజీ ) పటేల్, ఇలేగోవ్ సర్పంచ్ జాఫర్ పటేల్, ఇలేగావ్ డాక్టర్, చాంద్ పటేల్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కళవతి, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# స్పీకర్ పై అనుచిత వాక్యాలపై డోంగ్లీ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఖండన




మద్నూర్ / సెప్టెంబర్ 07 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై ఎమ్మెల్సీ తాత మధు చేసినటువంటి అనుచిత వాక్యాలపై డోంగ్లీ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించడం జరిగింది. సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఖండన సభలో పార్టీ మండల అధ్యక్షుడు గజానన్ దేశాయి మాట్లాడుతూ దళిత ముద్దు బిడ్డ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వాక్యాలు చేసిన ఎమ్మెల్సీ మధును తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఒక పెద్ద అయన హోదా ను గౌరవించకుండా రౌడీలాగ అనుచిత వ్యాఖ్యలు చేయడం సభ కు కాదని తెలిపారు. బి ఆర్ ఎస్ నాయకులకు చిత్త శుద్ధి ఉంటే అభివృద్ధి విషయాలపై చర్చించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నా విషయాన్ని జిర్ణించుకోకుండా లేనిపోని అపోహలు శృష్టించి శాసన సభ ను నడవనియకుండా ప్రజల యొక్క హక్కుల పై మాట్లాడకుండా విధి రౌడీగా ప్రవర్తించడం సరి కాదని తెలిపారు. జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు ఆదేశాలు అనుసారంగా రాబోయే రోజులలో ఎమ్మెల్సీ తాత మధు పై చట్టభద్ధంగా చర్యలు తీసుకునే విధంగా కార్యాచరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దళితులు తాత మధు యొక్క అహంకారాన్ని తాట తీయడం ఖాయం అని తెలిపారు. 1000 రోజుల కాంగ్రెస్ పాలనకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్న విషయాన్నీ ప్రతి పక్ష నాయకులు జిర్ణించుకోవడం లేదని తెలిపారు. దమ్ముంటే అసెంబ్లీలో ప్రశాంతంగా నడుపించే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రజల యొక్క సమస్యలపై మాట్లాడాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఇప్పటి వరకు అసెంబ్లీ రాకపోవడం వారి యొక్క చిత్త శుద్ధికి నిదర్శనం అని తెలిపారు. తక్షణమే ఎమ్మెల్సీ తాత మధు దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ ను సభ ముఖంగా క్షమాపణ కోరాలని రాష్ట్ర సరిహద్దు డోంగ్లీ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరడం జరిగింది. ఖండన లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గజానాన్ దేశాయి, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు బాచ వార్ లక్ష్మణ్, మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, మాజీ ఎంపీటీసీ దిన్ దయాల్, మొఘ సర్పంచ్ బస్వంత్ పటేల్, విలాస్ గైక్వాడ్, ఉమాకాంత్ పటేల్, సంగ్రామ్ పటేల్ (దోతి సర్పంచ్ ), మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా రత్నగిరి లక్ష్మీనర్సింహస్వామి జాతర

- పోటెత్తిన భక్తజనం.. కిటకిటలాడిన కొండ పరిసరాలు..
- పకడ్బందీగా పోలీసు బందోబస్తు..





భీమదేవరపల్లి/ సెప్టెంబర్ 07/అక్షరం న్యూస్:-

హన్మకొండ జిల్లా భీమదేవరపల్లిమండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన రత్నగిరి శ్రీలక్ష్మీనర్సింహస్వామి జాతర సోమవారం కనులపండువగా జరిగింది. కేవలం ఒక్కరోజు మాత్రమే జరిగే ఈ జాతర శ్రావణ మాసం చివరి రోజును పురస్కరించుకుని భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల గోవింద.. నారసింహ నామస్మరణలతో రత్నగిరి కొండ పరిసరాలు మార్మోగాయి. నిష్ఠగల దేవుడిగా ప్రసిద్ధి చెందిన రత్నగిరి స్వామి సన్నిధికి ఎవరైనా మద్యం మాంసం సేవించి వస్తే తేనెటీగలు దాడి చేస్తాయనేది వందేళ్లుగా వస్తున్న భక్తుల విశ్వాసం. ఆ సంప్రదాయాన్ని గౌరవిస్తూ భక్తులు తీవ్ర నిష్ఠతో కొండపై వెలసిన స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నిర్వాహకులు చలువ పందిళ్లు, క్యూలైన్లు, తాగునీరు తదితర మౌలిక వసతులు కల్పించారు. కొండపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎల్కతుర్తి సీఐ శ్రీనివాస్, వంగర ఎస్సై దివ్య ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆలయ పూజారి ఇంచారం శ్రీనివాసశర్మ, సర్పంచ్ వంగ తిరుమల-సురేశ్, పంచాయతీ కార్యదర్శి సుజాత, అధికారులు పాల్గొన్నారు.

## ములకలపల్లి మండలంలో ప్రజావాణికి ఐదు అర్జీలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /సెప్టెంబర్ 7 /అక్షరం న్యూస్-:

ములకలపల్లి మండల రైతు వేదికలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం ఐదు వినతిపత్రాలు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.పాతగంగారాం గ్రామానికి చెందిన సున్నం సరోజినీ తదితరులు తమ పోడు భూమి ఆక్రమణకు గురవుతోందంటూ అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. సీతారామపురం గ్రామానికి చెందిన దుబ్బా పెద్దబాబు, ఎర్రడ్డు తమ పశువుల కొట్టం బిల్లును మంజూరు చేయాలని ఉపాధి హామీ పథకం అధికారులను కోరారు. కమలాపురం గ్రామానికి చెందిన గుజ్జుల లక్ష్మి ఒంటరి మహిళా పింఛను కోసం, అదే గ్రామానికి చెందిన గొల్ల సత్యవతి వితంతు పింఛను కోసం దరఖాస్తు చేసుకున్నారు. అలాగే, జగన్నాధపురం (చింతపేట)కు చెందిన మడకం లక్ష్మి వితంతు పింఛను మంజూరు చేయాలని కోరుతూ మండల పరిషత్ అభివృద్ధి అధికారికి అర్జీ సమర్పించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.వి. సత్యనారాయణ, నాయబ్ తహసీల్దార్ భాగ్యలక్ష్మి, విద్యుత్ శాఖ సహాయ ఇంజినీర్ బి. నరేష్ కుమార్, మిషన్ భగీరథ సహాయ కార్యనిర్వాహక ఇంజినీర్ సిహెచ్.ఆర్.ఎస్.ఎస్. వరప్రసాద్, గృహనిర్మాణ శాఖ సహాయ ఇంజినీర్ కె. సాహిత్య, వ్యవసాయాధికారి బి. అరుణ్ బాబు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పర్యవేక్షకురాలు బి. సామ్రాజ్యం, మండల విద్యాశాఖాధికారి జి. సత్యనారాయణ, పశువైద్యాధికారి పి. రామకృష్ణ, గృహనిర్మాణ శాఖ మరో సహాయ ఇంజినీర్ జి. శ్రీధర్, అటవీ శాఖ క్షేత్రాధికారి జి. సువర్చల, ఉపాధి హామీ పథకం అదనపు కార్యక్రమ అధికారి ఎ. హుస్సేన్, వైద్య ఆరోగ్య శాఖ పర్యవేక్షకులు బి. శ్రీకృష్ణ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఆర్. శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ శాఖ సహాయ ఇంజినీర్ కె. సుబ్బరాజు, ఆబ్కారీ శాఖ అధికారి ఎం.డీ. రహమాన్ బాబా, ఇందిరా క్రాంతి పథకం సమన్వయకర్త ఆర్. ఉపేందర్, నీటిపారుదల శాఖ ప్రధాన సహాయకులు కె. కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ములకలపల్లిలో ఘనంగా మండల స్థాయి క్రీడా పోటీల సన్నాహాలు

- ఈనెల 10, 11 తేదీల్లో కమలాపురంలో పోటీల నిర్వహణ.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /సెప్టెంబర్ 7/ అక్షరం న్యూస్-:

ములకలపల్లి మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీల నిర్వహణ ఏర్పాట్లపై స్థానిక మండల వనరుల కేంద్రంలో సోమవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి జి. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో దాగివున్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఈనెల పదవ తేదీన బాలికలకు, పదకొండవ తేదీన బాలురకు మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు సత్యనారాయణ తెలిపారు. ములకలపల్లిలోని ఆదర్శ పాఠశాల ప్రాంగణం ఈ పోటీలకు వేదికగా నిలుస్తుందని స్పష్టం చేశారు. అండర్-14, అండర్-17 బాలబాలికల విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. చదువుతో పాటు క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని, క్రీడాకారులు పట్టుదలతో పాల్గొని ఉన్నత స్థాయికి ఎదగాలని అధికారులు ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మండల వ్యాయామ ఉపాధ్యాయులు రాంబాబు, సురేష్, నిర్మల, ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కేటీఆర్ తాత మధు ల దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు



ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్ 07 అక్షర న్యూస్

రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు ఆదేశానుసారం:వర్షాకాల తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సోమవారం దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ కెసిఆర్ కేటిఆర్ తాత మధు దిష్టి బొమ్మలను మండలంలోని గుంపుల గ్రామంలో. దహనం చేశారు ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తిప్పారపు సంపత్,రవి,శ్రీనివాస్,అజయ్, గాదం రాజేందర్ వేల్పుల రమేష్ ,కడారీ కుమార్ సుధాకర్ రెడ్డి సర్వ రమేష్ రాజిరెడ్డి దేశిని చంద్రమోహన్ మరియు గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పిల్లల వెంకటేష్ గౌడ్, శ్రీనాథ్,వికాస్ గణేష్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# హాజీ రంజాన్ ఖాన్ కు ఘన సన్మానం..



- “హజ్ అనేది కేవలం ఒక ప్రయాణం కాదు అది ఆత్మను శుద్ధి చేసే పవిత్ర మార్గం ఒక గొప్ప ఆధ్యాత్మిక ప్రక్షాళన..
- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా...
- మేయర్ మూడ్ గణేష్
- డా. నయీమ్ ఖురేషి.

భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెం సెప్టెంబర్ 7 అక్షరం న్యూస్-:

కొత్తగూడెం ఉర్దూఘర్ షాది ఖానా లో సోమవారం రంజాన్ ఖాన్ కు ఘనంగా సన్మానం నిర్వహించడం జరిగింది. ఇటీవల హజ్ యాత్రను విజయవంతంగా ముగించుకొని స్వదేశానికి వచ్చిన ప్రముఖ వ్యాపారవేత్త అయిన హాజీ మహమ్మద్ రంజాన్ ఖాన్ కి హృదయపూర్వక అభినందనలు తెలిపిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, డా. నయీమ్ ఖురేషి.. వారు మాట్లాడుతూ హజ్ అనేది కేవలం ఒక ప్రయాణం కాదు అది ఆత్మను శుద్ధి చేసే పవిత్ర మార్గం ఒక గొప్ప ఆధ్యాత్మిక ప్రక్షాళన అని అన్నారు.అనంతరం హాజీ రంజాన్ ఖాన్ కు ముస్లిం మైనారిటీ నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని సన్మానించారు. ముఖ్య అతిథిగా హాజరైన సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, డా. నయీమ్ ఖురేషి హాజీ రంజాన్



ఖాన్ కు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు... హాజరైన వారికి భోజనం ఏర్పాటు నిర్వహించి మక్కా నుండి తెచ్చిన కానుకలు బహుమతిగా అందజేసిన రంజాన్ ఖాన్, ఈ కార్యక్రమంలో రంజాన్ ఖాన్ కుటుంబ సభ్యులు, జాఫర్ ఖురేషి, మక్బూల్ ఖురేషి, ఎండీ సిరాజుద్దీన్, షమీమ్మద్దీన్, యూసుఫ్, నజీర్ ఖాన్ అమృద్దీన్ ఖిర్వల, జమాల్, బాబుజని ఖాన్, అదం ఖాన్, మసీదు ఇమాములు, ముస్లిం మత పెద్దలు, స్థానిక ముస్లిం మైనారిటీ నాయకులు, తదితరులు పాల్గొని సన్మానించారు.

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన


# ఎమ్మెల్సీ తాతా మధు సభ్యత్వం రద్దు చేయాలి..





- రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్‌ను అవమానించడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే...
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధును వెంటనే సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేసిన డీసీసీ అధ్యక్షుడు అయూబ్ ...






వరంగల్ జిల్లా / వరంగల్ టౌన్ / సెప్టెంబర్ 7 / అక్షరం న్యూస్ -:

తెలంగాణ శాసనసభ సాక్షిగా ఉన్నతపదవిలో ఉన్న గౌరవనీయ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ





తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ టీపీసీసీ ఆదేశాల మేరకు నేడు వరంగల్‌లోని పోచమ్మ మైదాన్ సెంటర్‌లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ అయూబ్ మరియు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలువేరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తాతా మధు దిష్టిబొమ్మను దహనం చేసి, ఆయనపై బీఆర్ఎస్ పార్టీ తక్షణమే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, స్పీకర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ...ఒక దళిత బిడ్డ రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా ఉన్నతస్థానంలో కొనసాగుతుండగా, ఆయనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు.దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని హామీ ఇచ్చి పదేళ్ల అధికారంలో కొనసాగిన బీఆర్ఎస్ నాయకులు, ఇప్పుడు అదే దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి స్పీకర్‌గా ఉన్నత పదవిలో కొనసాగడాన్ని జీర్ణించుకోలేక ఇలాంటి వ్యాఖ్యలకు దిగడం వారి అహంకారానికి నిదర్శనమని అయూబ్ మండిపడ్డారు.ప్రజల సమస్యలపై చర్చించాల్సిన శాసనసభ్యులు వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజాస్వామ్యానికి చీకటి రోజని అన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి ప్రజా సమస్యలను పట్టించుకోని బీఆర్ఎస్ నాయకులు, ప్రతిపక్షంలో ఉన్నా తమ వైఖరిని మార్చుకోలేదని విమర్శించారు.

రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన తాతా మధుపై బీఆర్ఎస్ పార్టీ తక్షణమే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ స్పష్టం చేశారు...ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేష్, మాజీ కార్పొరేటర్ గుండేటి నరేందర్, జన్ను శీభా రాణి - అనిల్ కుమార్, తత్తరి లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షుడు కొమురరెడ్డి మండల అధ్యక్షుడు దాడి శివ, డివిజన్ అధ్యక్షులు బాసని కరుణాకర్, కుసుమ సతీష్, సన్నీ, సయ్యద్ ఇంతియాజ్, జన్ను అరుణాకర్, రాజ్ కుమార్, కందుల అశోక్, కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి శ్రీను, బాషాపక సదానందం, కోదాటి అనిల్, కమ్మలుదిన్, తాయిర్ భాయ్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల, టౌన్, డివిజన్, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....






## ప్రజావాణి'కి మూగజీవాలు.. పాడిరైతుల వినూత్న నిరసన

- పశువైద్యాధికారికి ఇతర విధుల కేటాయింపుపై ఆగ్రహం.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ సెప్టెంబర్ 7 /అక్షర న్యూస్:



పశువులకు సకాలంలో వైద్యం అందక ఇబ్బందులు పడుతున్న పాడిరైతులు ఏకంగా మూగజీవాలను తోలుకుని ప్రజావాణి వేదిక వద్దకు రావడం సోమవారం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి రైతులు తమ పశు వులతో తరలివచ్చి అధికారుల ఎదుట వైద్య పరీక్షలు చేయించుకుంటూ వినూత్న రీతిలో సమస్యను విన్నవించారు.మండల కేంద్రానికి చెందిన పాడిరైతు అన్నే శ్రీనివాసరావు ఎంపీడీఓకు లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో విస్తారంగా పశుసంపద ఉందని, దాదాపు అందరి జీవనాధారం పాడిపరిశ్రమేనని పేర్కొన్నారు. అయితే మండల మొత్తానికి డాక్టర్ పి. రామకృష్ణ ఒక్కరే పశువైద్యాధికారిగా సేవలందిస్తున్నారని తెలిపారు. ఆయనకు పశువైద్యంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల సర్వేలు, నిరంతర శాఖాపరమైన సమావేశాల బాధ్యతలు అప్పగించడంతో క్షేత్రస్థాయిలో పశువులకు సరైన వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకే అధికారి ఇన్ని పనులు ఎలా చేయగలరని, అత్యవసర సమయాల్లో వైద్యం అందక మూగజీవాలు ప్రాణాలు కోల్పోవాల్సి వస్తోందని రైతులు వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పశువైద్యుడిపై ఇతర పనుల భారాన్ని తగ్గించాలని, ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులను తక్షణమే భర్తీ చేసి మూగజీవాలకు నిరంతర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ఊకే శిరీష మృతి పై సమగ్ర విచారణ జరపాలి పౌర హక్కుల సంఘం డిమాండ్

- తుక్కుగూడ ప్రైమ్ కేర్ ఆసుపత్రి యాజమాన్యంపై చర్య తీసుకోవాలి.
- ముఖ్యమంత్రి హామి నెరవేర్చాలి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ సెప్టెంబర్ 7/అక్షరం న్యూస్:

తుక్కుగూడ ప్రయివేటు ఆసుపత్రి ప్రైమ్ కేర్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ఊకే శిరీష మృతి చెందిందని కనీస రక్షణ కల్పించాల్సిన బాధ్యతను విస్మరించారని పౌర హక్కుల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఎస్.ఉపేందర్ రావు పేర్కొన్నారు. చౌటిగూడెం గ్రామానికి చెందిన ఊకే శిరీష మృత్యువాత సంఘటన పట్ల తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగేంద్రబాబుతో కలిసి శిరీష కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్బంగా విలేకరుల తో మాట్లాడుతూ ఊకే శిరీష హత్య, అత్యాచార సంఘటనలో ఇంకా ఎవరెవరు ఉన్నారో సమగ్ర విచారణ జరపాలన్నారు. ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా తమ పరిశీలనలో తేలిందన్నారు. పౌర హక్కుల సంఘం హైదరాబాదు నిజ నిర్ధారణ బృందం ఆ సంఘటన ప్రాంతాన్ని పర్యటించిందని వివరించారు. ఆసుపత్రి యాజమాన్యం పైన తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శిరీష కుటుంబానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎస్.ఉపేందర్ రావు,బి.నాగేంద్రబాబు డిమాండ్ చేశారు.

## స్పీకర్ పై టిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నాం

- మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కోడం రజిత

కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 07/అక్షరం న్యూస్:



తెలంగాణ శాసనసభ స్పీకర్ పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఇల్లంతకుంట మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోడం రజిత తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూస్పీకర్ పదవి ఏ ఒక్క పార్టీకి, వ్యక్తికి సంబంధించినది కాదని.. అది శాసనసభ గౌరవానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతీక అని రజిత పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్ ను కించపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనన్నారు.రాజకీయంగా విభేదాలు ఉండొచ్చని.. కానీ రాజ్యాంగబద్ధమైన పదవుల గౌరవాన్ని కించపరిచేలా వ్యక్తిగత దూషణలు, అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని స్పష్టం చేశారు."స్పీకర్ ను అవమానించడం అంటే శాసనసభ గౌరవాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమే" అని ఆమె అన్నారు.తాతా మధు తన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని తెలంగాణ శాసనసభ స్పీకర్ కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని రజిత డిమాండ్ చేశారు.

# చౌకబారు విమర్శలకు అశ్వారావుపేట అభివృద్ధే సమాధానం

- రూ.40 కోట్లతో రహదారుల విస్తరణ.. రూ.36 కోట్లతో ఆసుపత్రి అభివృద్ధి
- రూ.200 కోట్లతో సమీకృత పాఠశాల నిర్మాణం.. జూపల్లి రమేష్ బాబు

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / సెప్టెంబర్ 7 / అక్షరం న్యూస్:కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా ఆసుపాక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వెయ్యి రోజుల పాలన పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువత, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్, యువ నాయకుడు జూపల్లి రమేష్ బాబు హాజరై మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులే విమర్శలకు సమాధానమని ఆయన అన్నారు.

### అభివృద్ధి పనులే సమాధానం

కొందరు చౌకబారు విమర్శలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని రమేష్ బాబు అన్నారు. ప్రజల కళ్లముందే జరుగుతున్న అభివృద్ధిని చూసిన తర్వాత కూడా విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. నిధులు తీసుకురాకుండా విమర్శలు చేయడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని, తాము తీసుకొచ్చిన నిధులు, జరుగుతున్న పనులే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు.

### రూ.40 కోట్లతో రహదారుల విస్తరణ

అశ్వారావుపేట మండలంలో రహదారుల విస్తరణకు దాదాపు రూ.40 కోట్ల నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టినట్లు తెలిపారు. గతంలో సమస్యాత్మకంగా ఉన్న రహదారుల పరిస్థితిని మార్చేలా పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో గతంలో పనిచేసిన ఎమ్మెల్యేలకు భిన్నంగా నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని అన్నారు.



### వైద్యానికి అధిక ప్రాధాన్యం

ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి దాదాపు రూ.36 కోట్లతో పనులు వేగంగా కొనసాగుతున్నాయని రమేష్ బాబు తెలిపారు. అభివృద్ధి కనిపించడం లేదని విమర్శించే వారు ఒక్కసారి ఆసుపత్రికి వెళ్లి పనులను పరిశీలించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించేందుకు దాదాపు పది మంది వైద్యులను అందుబాటులోకి తీసుకురావడంలో ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు.

### విద్యారంగానికి భారీ నిధులు

గురుకుల పాఠశాల, సమీకృత పాఠశాల నిర్మాణానికి దాదాపు రూ.200 కోట్ల నిధులను మంత్రుల సహకారం, ముఖ్యమంత్రి దీవెనతో తీసుకువచ్చినట్లు తెలిపారు. పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. పట్టణంలో మధ్య దీపాల ఏర్పాటు పనులతో పాటు, మున్సిపాలిటీగా ఏర్పడకముందు పేరాయిగూడెం పంచాయతీ పరిధిలో దాదాపు రూ.4 కోట్లతో మట్టి రోడ్ల స్థానంలో సీసీ రోడ్లు నిర్మించినట్లు వివరించారు.

### పనులతోనే బదులిస్తాం

విద్య, వైద్యం, రహదారులు, మౌలిక వసతుల రంగాల్లో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారని రమేష్ బాబు అన్నారు. వెయ్యి రోజుల పాలనలో జరిగిన అభివృద్ధిని చూసిన తర్వాత కూడా చౌకబారు విమర్శలు చేయడం ప్రజల తీర్పును అవమానించడమేనని ఘాటుగా వ్యాఖ్యానించారు. మాటలతో రాజకీయాలు చేసే వారికి అభివృద్ధి పనులతోనే సమాధానం చెబుతామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం, సర్పంచులు, మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువ కార్యకర్తలు, మహిళలు, గ్రామ ప్రజలు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేటీఆర్, హరీష్‌రావుల అరెస్టులతో అశ్వారావుపేటలో దద్దరిల్లిన బీఆర్ఎస్ నిరసన

- భారీ ద్విచక్ర వాహన ర్యాలీ.. ప్రధాన రహదారిపై బైఠాయింపు
- వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై ఆగ్రహం.. 200కు పైగా విజ్ఞాపన పత్రాలు

అశ్వారావుపేట / సెప్టెంబర్ 07 / అక్షరం ప్రతినిధి:

అసెంబ్లీ సమావేశాల వేళ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల అరెస్టులను నిరసిస్తూ అశ్వారావుపేటలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ ఆందోళన చేపట్టాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందంటూ మండిపడ్డారు.

### భారీ ద్విచక్ర వాహన ర్యాలీ

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్ పిలుపు మేరకు స్థానిక నాయకులు, కార్యకర్తలు పట్టణంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో వాహనాలతో ర్యాలీగా ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.

### 200కు పైగా విజ్ఞాపన పత్రాలు

మండల ప్రజాపాలన కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం, హామీల అమలు కోరుతూ 200కు పైగా విజ్ఞాపన పత్రాలను అధికారులకు సమర్పించారు.



### వెయ్యి రోజులైనా హామీలు అమలు కాలేదు

బీఆర్ఎస్ నాయకురాళ్లు కాసాని నాగశేషా పద్మ, వగ్గెల పూజ, కౌన్సిలర్ డాక్టర్ ఉదయజ్యోతి మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో హామీలు నెరవేరుస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. వెయ్యి రోజులు గడిచినా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు.

### మహిళా ప్రజాప్రతినిధుల అరెస్టుపై ఆగ్రహం

ప్రతిపక్షం గొంతు నొక్కేందుకు మహిళా ప్రజాప్రతినిధులు అని కూడా చూడకుండా పోలీసులు వ్యవహరించిన తీరు దారుణమని వారు మండిపడ్డారు. మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డిని పురుష పోలీసులతో అరెస్టు చేయించడం, మహిళా ప్రజాప్రతినిధుల పట్ల అనుచితంగా వ్యవహరించడం తీవ్రంగా ఖండించారు. తెలంగాణ సమాజంలో మహిళలకు ఉన్న గౌరవాన్ని దెబ్బతీసేలా ప్రభుత్వం వ్యవహరించడం సరికాదన్నారు.

### ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం

హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని నాయకులు అన్నారు. తక్షణమే ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమ పాలనను పునరుద్ధరించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

### భారీగా పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

ఈ నిరసన కార్యక్రమంలో జుజ్జురపు శ్రీరామ్‌మూర్తి, గుడవర్తి వెంకటేశ్వరరావు, సత్యవరపు సంపూర్ణ, ఇస్లావత్ లక్ష్మి, మోటూరి మోహన్ మరియు ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, యువజన, విద్యార్థి విభాగాల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## కోతుల నివారణకు చర్యలు

# తీసుకోవాలని ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చిన సర్పంచ్

ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్ 07 అక్షరం న్యూస్

గ్రామాలలో విపరీతంగా కోతుల బెడద ఉండడంవల్ల ప్రజలకు అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అంతేకాకుండా పిల్లలు ఉదయాన్నే స్కూలుకు పోయేందుకు భయపడుతున్నారని అదేవిధంగా రైతులు వేసుకున్న పంటను కూడా విధ్వంసం చేస్తూ రైతులపైకి ఎగబడి గాయాలపాలు చేస్తున్న కోతులను నివారించాలని సోమవారం ప్రజావాణిలో నోడల్ అధికారికి వినతి పత్రం ఇచ్చిన జీలకుంట గ్రామ సర్పంచ్ రాగిడి మంగా శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ

మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో అనేకమైనటువంటి కోతుల బెడద ఎక్కువ ఉండడం వల్ల గ్రామాలలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వాటిని నివారించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని దీనిపై వెంటనే చర్యలు తీసుకొని కోతుల బెడద నుండి గ్రామవాలనం పంటలను మరియు ప్రజలను రక్షించాలని అన్నారు అంతే కాకుండా ప్రతి గ్రామంలో విపరీతమైన కోతులు విధ్వంసం సృష్టిస్తున్నాయని వాటి వలన గ్రామంలో ఉన్న సర్పంచులు ఏమీ చేయలేని పరిస్థితిలు ఉన్నాయని ప్రజలంతా తమపై అసహనం వ్యక్తం చేస్తున్నారని కోతుల నివారణ చేయాలంటే దానికి కావలసిన బడ్జెట్ గ్రామపంచాయతీలో లేకపోవడంతో ఏమి చేయలేని పరిస్థితులు ఏర్పడ్డాయని



అంతేకాకుండా గ్రామంలో ఎవరికి రక్షణ లేకుండా పోతుందని వెంటనే అధికారులు స్పందించి కోతుల బెడద నుండి ప్రజలను రక్షించి కోతుల బెడద నివారించాలని కోరారు.

## దళిత స్పీకర్ ను అవమానించడం అంటే దళిత జాతిని అవమానించినట్లే వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి

- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దొగ్గల భాస్కర్



కరీంనగర్/ జమ్మికుంట/ సెప్టెంబర్ 07/ అక్షరం న్యూస్: తెలంగాణ శాసనసభ ఉన్నతనమైన స్థానంలో ఉన్న దళిత స్పీకర్ ను అవమానించడం అంటే తెలంగాణ దళిత జాతిని అవమానించినట్లనని వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దొగ్గల భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూరాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అనుమతించకపోవడంతో అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ నేతలు అర్థరహిత విధంగా వ్యవహరించారని జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దొగ్గల భాస్కర్ విమర్శించారు.రోజుకు ఒక వేషాధారణతో నల్ల టీషర్టులు ధరించి రోడ్లపై హైడ్రామా చేస్తూ ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆయన అన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలోకి నల్ల టీషర్టులతో నిరసన తెలపడానికి ఇబ్బంది లేదు కానీ, టీషర్టులపై ఆరోపణలను ముద్రించుకొని రావడం చట్టవిరుద్ధమని తెలిపారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ దళితులని తెలిసి కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు మీడియా ముందు ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాతా మధును పదవి నుండి తొలగించి, పింఛన్ సౌకర్యం రద్దు చేసి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి జైల్లో వేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్సీ తాతా మధు రాజీనామా చేయాలి : దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు

కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 07/అక్షరం న్యూస్:



శాసనసభాపతి వంటి అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిపై బూతులు తిడుతూ అమర్యాదకరంగా మాట్లాడిన ఎమ్మెల్సీ తాతా మధు తీరును శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు తీవ్రంగా ఖండించారు.సభాపతిని కించపరిచేలా అసభ్య పదజాలంతో మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థకు, శాసనసభ గౌరవానికి అవమానకరమని అన్నారు. రాజకీయ విభేదాలు ఉండవచ్చు, విధానాలపై విమర్శలు చేయవచ్చు, కానీ రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిని వ్యక్తిగతంగా కించపరచడం సమర్థనీయం కాదన్నారు.దళితులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగినా వారిపై వివక్ష, చిన్నచూపు కొనసాగడం దురదృష్టకరమన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు రాజీనామా చేసి సభాపతికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయనపై శాసనసభ నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవాలని, ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరారు.ఇది తెరాస నేతల అహంకారానికి నిదర్శనమని, ఈ అంశంపై ప్రతిపక్ష నేతగా కేసీఆర్ స్పందించాలని అన్నారు. నిన్న జరిగిన శాసనసభాపక్ష సమావేశంలో సభాపతిని అవమానించేలా మాట్లాడాలని కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ప్రోత్సహించారా అని ప్రశ్నించారు.

## ప్రభుత్వ మొండి వైఖరిపై మాజీ ఎమ్మెల్యే షిండే నిరసన



మద్నూర్ / సెప్టెంబర్ 07 ( అక్షరం న్యూస్ -కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా రాష్ట్ర సరిహద్దు మద్నూర్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అనుచరా వర్గాలు రోడ్డు పై కూర్చుండి నిరసనలు తెలిపారు. సోమవారం రోజున హనుమాన్ ఆలయం వద్దా మాజీ ఎమ్మెల్యే షిండే నల్ల బ్యాడ్జిలు నెత్తికి నల్ల రిబ్బన్లు కట్టుకొని ప్రభుత్వ వైఖరి పై నిరసనలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే షిండే మాట్లాడుతూ అసెంబ్లీ ప్రారంభ మొదటి రోజున బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే బ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల టీషర్ట్ లు, రిబ్బన్ లు కట్టుకొని అసెంబ్లీ వస్తే రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ ల సహాకారం తో లోపలికి అనుమతి ఇవ్వకుండా తోపులట చేయడం సమంజసం కాదని తెలిపారు. ఈ తోపులటలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కు గాయాలు కావడం జరిగిందని తెలిపారు. బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేల మద్దతుగా మద్నూర్ కేంద్రంలో బి ఆర్ ఎస్ నాయకులు నిరసనలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే షిండే, పార్టీ ప్రధాన కార్యదర్శి గోవింద్, మాజీ సర్పంచులు దరస్వర్ సురేష్, గఫ్ఫార్, రాజు పటేల్,, సుల్తాన్ పేట్ సర్పంచ్ రాజేశ్వర్ గౌడ్, సుధీర్ వాగ్మారె, పాకల్ వార్ విజయ్, కృష్ణ పటేల్, మండల నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ మధును వెంటనే శాసనమండలి నుండి తొలగించాలి

- స్పీకర్ కి వెంటనే క్షమాపణలు చెప్పాలి.
- బిఆర్ఎస్ పార్టీ వారి అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది..



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / సెప్టెంబర్ 07 / అక్షరం న్యూస్-:

పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో మరియు పట్టణ కేంద్రాల్లో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ప్రధాన రోడ్లపై బైఠాయించి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ. వర్షాకాలం తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం రోజున నుండి ప్రారంభం కాగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అతడిని వెంటనే శాసనమండలి నుండి తొలగించాలని అన్నారు. అసెంబ్లీ వద్ద బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు చేసిన హంగామా అంతాఇంతా కాదని వారికి కాంగ్రెస్ ప్రభుత్వంను విమర్శించడం అలవాటైపోయింది అని కేసీఆర్ నిన్న ఆదివారం రోజున బిఆర్ఎస్ ఎల్పీ సమావేశం నిర్వహించి తమ పార్టీ శాసనసభ్యులకు స్పీకర్ ని దూషించమని దిశానిర్దేశం చేశారని అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ చేస్తున్న అనైతిక చర్యలను ప్రజలందరూ గమనిస్తున్నారని వారికి మళ్ళీ తిరిగి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెబుతారని తెలిపారు. స్పీకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల చిత్తశుద్ధితో బాధ్యత వహించి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన వ్యాఖ్యల పట్ల నిండు అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కంటతడి పెట్టడం బాధాకరమని వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యక్తులు సభలో కొనసాగితే చట్ట సభలకు చెడ్డ పేరు వస్తుంది అని అన్నారు. స్పీకర్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మరియు అభివృద్ధి కార్యక్రమాలను చూసి బిఆర్ఎస్ పార్టీ వారు ఓర్చుకోలేకపోతున్నామని వారి ఉనికిని చాటుకునేందుకు రోడ్ల మీదకు వచ్చి ఏవో ఆందోళన కార్యక్రమాలను చేస్తామంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత స్పీకర్‌పై అసభ్య పదజాలం బీఆర్ఎస్ నేతల దురహంకారానికి పరాకాష్ట అని అన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు ఒక దళిత స్పీకర్‌ను ఉద్దేశించి తీవ్రమైన పదజాలం ఉపయోగించడం అత్యంత అభ్యంతరకరం. ఇది కేవలం ఒక వ్యక్తిని అవమానించడం కాదు. దళిత స్పీకర్ మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన తీరుగా తెలంగాణ సమాజం చూస్తోందని తెలిపారు. సభలో మాట్లాడటానికి దమ్ము లేక ప్రజల సమస్యలపై మాట్లాడే ధైర్యం లేక తమ నాయకుడు అసెంబ్లీకి రాకపోవడంపై సమాధానం చెప్పలేక విషయాన్ని పక్కదారి పట్టించేందుకు బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అడ్డమైన పిచ్చివేషాలు తెలంగాణ ప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. రాజకీయ భేదాలు ఉండొచ్చు, విమర్శలు చేసుకోవచ్చు కానీ స్పీకర్ పదవికి, వ్యక్తిగత గౌరవానికి, దళితుల ఆత్మగౌరవానికి భంగం కలిగించే స్థాయిలో అసభ్య పదజాలం ఉపయోగించడం ఏమాత్రం సమర్థనీయం కాదు అని ఈ దురహంకారాన్ని తెలంగాణ సమాజం ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల దురుసు ప్రవర్తన ప్రజాస్వామ్యంపై దాడి

- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి.



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / సెప్టెంబర్ 07 / అక్షరం న్యూస్-:

రాష్ట్ర అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్రంగా ఖండించాల్సిన విషయమని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ సాక్షిగా ప్రజా ప్రతినిధుల పట్ల పోలీసుల దురుసు ప్రవర్తనకు నిరసనగా పెద్దపల్లి బస్టాండ్ వద్ద సోమవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అసెంబ్లీలో ప్రస్తావించేందుకు ప్రజాప్రతినిధులు వస్తే వారిని అడ్డుకుని తోపులాటకు దిగి అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఏమాత్రం మంచిది కాదన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు, సునీత లక్ష్మారెడ్డి, జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్ తదితర బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల పట్ల పోలీసుల దురుసు ప్రవర్తన, తోపులాటలో కొందరికి గాయలవడం ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేస్తుందన్నారు. ముఖ్యంగా మహిళా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పట్ల పోలీసులు అనుచితంగా వ్యవహరించడం మరింత తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి మాట్లాడే హక్కు ఉందని, ప్రజల తరఫున ప్రశ్నించే హక్కు ఉందని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలదీసే హక్కు ఉందని ఆ హక్కులను పోలీసుల బలంతో అడ్డుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించడం సరికాదన్నారు. అసెంబ్లీ ప్రజల సమస్యలను చర్చించే పవిత్రమైన వేదికని, అక్కడికి వచ్చే ప్రజాప్రతినిధులను పోలీసులు అడ్డుకోవడం అంటే ప్రజల గొంతును అడ్డుకోవడమేన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని ప్రశ్నిస్తున్నందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ఇలాంటి చర్యలకు పాల్పడుతూ ప్రజల తరఫున ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం, నిరసన తెలిపితే పోలీసులతో అణచివేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకుని ప్రజాప్రతినిధుల హక్కులను గౌరవించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల సమస్యలపై పోరాటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపదన్నారు. పోలీసుల బెదిరింపులకు, అక్రమ నిర్బంధాలకు భయపడేది లేదున్నారు.

### 420 హామీల మీద ఓదెల నోడల్ అధికారికి

## ప్రజావాణిలోవినతి పత్రం ఇచ్చిన బిఆర్ఎస్ నాయకులు





ఓదెల సెప్టెంబర్ 07 / అక్షరం న్యూస్-:

ఓదెల బి ఆర్ స్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీల పై ఓదెల నోడల్ అధికారికి ప్రజావాణిలో మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు 420 హామీలను ఎందుకు నెరవేర్చడం లేదు ప్రజలకు తెలిపాలని కాంగ్రెస్ పార్టీ మోసం చేసి ప్రజల ఓట్లతో గద్దెనెక్కి ప్రజలను రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ఎరువులు వేసుకుందాం అంటే ఈ యాప్ ల పేరుతో రైతులను అనేక ఇబ్బందులను పెడుతున్నారని అంతేకాకుండా పండించిన పంటను కూడా అమ్ముకునేందుకు సరైనటువంటి వెసులుబాటు లేదని అంతేకాదు మహిళలకు గృహలక్ష్మి పథకం ఎక్కడ పోయిందని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వాగ్దానాలు చేసి మా కుటుంబాలను రావలసిన ప్రయోజనాలు అందించాలని కాంగ్రెస్ పార్టీలో ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను 13 డిక్లరేషన్ లను 6గ్యారంటీ ల పేరుతో ప్రజలను నమ్మించి అధికారులకు వచ్చిన 100 రోజుల్లో హామీలు నెరవేస్తామని చెప్పి ఇప్పటివరకు అనేక హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని అందువల్ల చాలా కుటుంబాలు నష్టపోయాయని మహాలక్ష్మి పథకం కింద 2.500 వందల రూపాయలు తులం బంగారం ఆడబిడ్డల రక్షణ కల్పించాలని రైతులందరికీ ప్రతి పంటకు రైతు భరోసా రైతు బీమా మరియు ఎరువుల కొరత లేకుండా పంపిణీ చేయాలని 24 గంటల నిరంతరం ఉచిత విద్యుత్ అందించాలని విద్యార్థులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు సహాయం అందించాలని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంలో పాటు ఇందిరమ్మ ఇల్లు అందించాలని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ భృతి ఉద్యోగ జాబ్ క్యాలెండర్ను అమలు చేయాలని అన్నారు విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ ఫీజులు చెల్లించాలని వృద్ధులకు వితంతువులకు దివ్యాంగులకు పెంచిన 4000 పెన్షన్ అందించాలని మహిళ లకు ప్రతి సంవత్సరం 12000 రూపాయలు ఆర్థిక సాయం అందించాలని ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి యువజన రైతు తదితర వర్గాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు లేకపోతే ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని దోషులుగా నిలబెట్టి గద్దె దించుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు హై రెడ్డి వెంకట్ రెడ్డి తో పాటు యువజన మండల అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ మాజీ సర్పంచులు ఆళ్ల రాజిరెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ కరక మల్లారెడ్డి వివిధ గ్రామాల కమిటీ అధ్యక్షులు భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమం

- నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి

కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 07/అక్షరం న్యూస్: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి ఏరియాలో నాలుగో వార్డులో లాడే శ్యామ్ రావు ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశిని కోటి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ఇల్లు కట్టుకోవాలని, తనకంటూ సొంత ఇల్లు ఉండాలని శ్యామ్ రావుకు ఆశ ఉండేదని, కానీ ఆర్థిక పరిస్థితుల వల్ల కట్టుకోలేకపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తనకు ఇందిరమ్మ ఇల్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు సహకారంతో ఇల్లు మంజూరైనట్లు తెలిపారు. ఆరు నెలల్లోనే ఇల్లు కట్టుకొని సోమవారం గృహప్రవేశానికి అందరినీ ఆహ్వానించి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, నా కల నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా అండగా ఉంటుందని, మాటలు కాదు చేతల్లో చూపించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అవుతాయని, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు నాయకత్వంలో నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కానీ, డబుల్ బెడ్ రూములు కానీ, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కానీ, పట్టణాలలో గ్రామాలలో అభివృద్ధి కానీ జరుగుతున్నాయని అన్నారు. అలాంటి గొప్ప నాయకుడిని మనందరం రానున్న రోజుల్లో దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 18 వార్డు కౌన్సిలర్ కుతాడి తిరుపతి, మాజీ కౌన్సిలర్ బొంగోని వీరన్న, పట్టణ కాంగ్రెస్ నాయకులు పంజాల అజయ్, నాలుగో వార్డ్ అధ్యక్షులు టెంకురాల కిషోర్, రాజేష్, లడే రామారావు, సాయినాథ్ యూత్ అసోసియేషన్ కందారపు రాజేష్, బలబత్తుల శ్రీకాంత్, గోపి, శ్రీధర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## సహచర పిల్లల హాస్పిటల్ నూతన భవనం ఘనంగా ప్రారంభం



కరీంనగర్/ జమ్మికుంట/ సెప్టెంబర్ 07/ అక్షరం న్యూస్:

పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలనే మహోన్నత లక్ష్యంతో డాక్టర్ తిరుపతయ్య పట్టణంలో సహచర పిల్లల హాస్పిటల్ ను ఏర్పాటు చేసి పేద ప్రజల పిల్లలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందిస్తున్నారు. పిల్లల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు అనే భావనతో అత్యాధునిక సౌకర్యాలతో నూతన భవనాన్ని నిర్మించారు. నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపాలిటి చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ దిలీప్, వైస్ చైర్మన్ జావిద్ , ట్రస్మ అధ్యక్షులు పుల్లూరి సంపత్ రావు, ముసిపట్ల తిరుపతిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ చందా రాజు తదితరులు హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబాల పిల్లలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించేందుకు ముందుకు వచ్చిన డాక్టర్ తిరుపతయ్యను అభినందించారు. పట్టణంలోనే ఇలాంటి ఆసుపత్రి ఏర్పాటు కావడం ఎంతో సంతోషకరమని, పేద ప్రజలకు ఇది ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఆసుపత్రి మరింత అభివృద్ధి చెంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## మానసిక దివ్యాంగురాలిపై లైంగిక దాడి

చిగురుమామిడి/ సెప్టెంబర్ 07, అక్షరం న్యూస్,

చిగురుమామిడి మండలంలోని ఉల్లంపల్లి గ్రామానికి చెందిన మానసిక దివ్యాంగురాలైన యువతిపై అదే గ్రామానికి చెందిన బల్లు బాలకృష్ణ లైంగిక దాడికి పాల్పడినాడు. ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి యువతిపై దాడికి పాల్పడినట్లు బాధితురాలు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె అరుపులు విని కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకోవడంతో నిందితుడు అక్కడి నుంచి పరారైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్సై జగదీశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నామని, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

## ప్రజావాణిలో వినతి పత్రం అందజేత



కరీంనగర్/ జమ్మికుంట/ సెప్టెంబర్ 07/ అక్షరం న్యూస్: ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించినప్రజావాణి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్. ఎంపిడిఓ, తహశీల్దార్, కమిషనర్ లకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పేద ప్రజలకు ఇస్తామన్న సంక్షేమ పథకాలను అందించాలని కోరుతూ వారం రోజుల పాటు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా చివరి రోజు మండల కార్యాలయాల్లో, జిల్లా కేంద్రంలో, నియోజకవర్గ కేంద్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ మున్సిపల్ పాలకవర్గం సభ్యులు, మండల నాయకులతో కలిసి అర్జీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. తహశీల్దార్ ఈ నివేదికను ప్రభుత్వానికి పంపి ఎంపిడిఓ, కమిషనర్ తో కలిసి ప్రజా సమస్యలపై ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, గౌరవ కౌన్సిలర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సారాంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభ రవీంద్రభారతిలో నిర్వహణ

- రైతాంగ పోరాట యోధులు సారంపల్లి మల్లారెడ్డి
- ఇల్లందకుంట సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెల్పూరి రాము

కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 07/అక్షరం న్యూస్: కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభ రాష్ట్ర రాజధాని రవీంద్రభారతిలో భారీ ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందకుంట సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చేల్పూరి రాము ఆయన చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడుతూ అనునిత్యం రైతుల హక్కుల కోసం నినదించిన వీరుడు, విరామ మెరుగని అవిశ్రాంత రైతాంగ పోరాట యోధుడు. రైతాంగ ఉద్యమంలో దశాబ్దాల తరబడి అలుపెరుగని పోరాటం సాగించిన ఆయన సేవలను ఇప్పటి నాయకత్వం ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశలను కొనసాగించాలని, కామ్రేడ్ మలారెడ్డి తన జీవితాన్ని రైతులు, కూలీలు, పేద ప్రజల హక్కుల కోసం అంకితం చేశారని కొనియాడారు. భూమి లేని పేదలకు భూమి పంపిణీ, రైతులకు గిట్టుబాటు ధరలు, రుణమాఫీ వంటి డిమాండ్ల సాధన కోసం ఆయన నిర్వహించిన ఉద్యమాలు చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు. గ్రామ గ్రామాన తిరిగి రైతులను సంఘటితం చేసిన ఆయన కృషి నేటి తరానికి ఆదర్శమని రాము పేర్కొన్నారు.




# ఫీజుల బకాయి - బీజేవైఎం లడాయి





కరీంనగర్/ జమ్మికుంట/ సెప్టెంబర్ 07/ అక్షరం న్యూస్:

ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చెయ్యండి, విద్యార్థుల భవిష్యత్ కాపాడండి, స్కాలర్షిపులను చెల్లించండి, మా కుటుంబాలను అప్పుల భారం నుండి రక్షించండి అనే నినాదంతో విద్యార్థి మహాధర్నా చలో ఇందిరాపార్క్ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుల పిలుపు మేరకు బీజేవైఎం పట్టణ అధ్యక్షులు తూర్పాటి శంకర్ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ కు బయల్దేరిన బీజేవైఎం, బీజేపీ నాయకుల అక్రమ అరెస్టులు సరికాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జమ్మికుంట టౌన్ ప్రెసిడెంట్ కొలకాని రాజు తన ఆదేశాల మేరకు విద్యార్థి ధర్నాకు తరలినట్టు తూర్పాటి శంకర్ తెలిపారు. వేల మంది విద్యార్థులతో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం ఉన్నందున ఆదివారం రోజున రాత్రి నుండే అక్రమ అరెస్టులు చెయ్యడం సరికాదని ఆయన హెచ్చరించారు. అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదని, రాష్ట్ర వ్యాప్తంగా ఎంత మందిని అక్రమ అరెస్టులు చేసిన కచ్చితంగా ఇందిరాపార్క్ వద్ద ధర్నా జరుగుతుందని, అవసరం అయితే అసెంబ్లీ ముట్టడికి కూడా వెనుకడుగు వేయబోమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోకుండా పాలన తీరు మార్చుకొని స్కాలర్షిప్లు విడుదల చెయ్యాలని, లేనట్లయితే రానున్న రోజులలో ఉద్యమాలు ఉధృతం అవుతాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పోడేటి అనిల్, అడువల శ్రీధర్, గట్టు సాయిరాం, పంజాల అనిల్, పసుపునూటి శివనాగరాజ్,, కైలాసకోటి గణేష్, దేవులపల్లి నవీన్, బోనగిరి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు వెంటనే దళితులకు క్షమాపణ చెప్పాలి

- క్షమాపణ చెప్పకుంటే మీ దొరల ఇంటి ముందు చావు డబ్బు కొడతాం బిడ్డ జాగ్రత్త
- కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి , ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ దొడ్డే శ్రీకాంత్



కరీంనగర్/ జమ్మికుంట/ సెప్టెంబర్ 07/ అక్షరం న్యూస్:

బీఆర్ఎస్ నాయకుడు ఎమ్మెల్సీ తాతా మధు దళిత స్పీకర్ పై చేసిన అనుచిత అమర్యాదకర వ్యాఖ్యలను కరీంనగర్ జిల్లా ఎస్సీ సెల్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు జిల్ల జనరల్ సెక్రెటరీ దొడ్డ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో శ్రీకాంత్ మాట్లాడుతూ స్పీకర్ పదవి అనేది రాజ్యాంగం ఇచ్చిన అత్యున్నత పదవి ఆ పదవిలో ఉన్న ఒక దళిత బిడ్డను హేళనగా మాట్లాడటం అంటే భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఆశయాలను అవమానించడమే తాతా మధు మాటల్లో దళితులు ఉన్నత పదవుల్లో ఉంటే చూడలేని బీఆర్ఎస్ నాయకుల కుల అహంకారం బయటపడింది. అధికారం కోసం దళిత బంధు అని చెప్పి మళ్ళీ దళితులనే అవమానించడం వారి నిజస్వరూపంఒక సాధారణ దళిత కుటుంబం నుండి వచ్చి స్పీకర్ స్థాయికి ఎదిగిన వ్యక్తిని విమర్శించడం కాదు గౌరవించుకోవాలి. ఆయనను కించపరిస్తే రాష్ట్రంలోని 1 కోటి దళితులను కించపరిచినట్లే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేము డిమాండ్ చేస్తున్నాం తాతా మధు తోపాటు కేసీఆర్ కేటీఆర్ 24 గంటల్లో బహిరంగంగా స్పీకర్ కి దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలి అలాగే బీఆర్ఎస్ పార్టీ ఆయనపై చర్య తీసుకోవాలి. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం. మీ దొరల ఇండ్లమందు చావు డబ్బు కొడతామని హెచ్చరించారు. దళితుల ఆత్మగౌరవం కోసం ఎంతవరకైనా పోరాడతాం ఆయన అన్నారు.

## ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో రంగ రంగా వైభవంగా లక్షబిల్వార్చన కార్యక్రమం



ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్ 07 అక్షరం న్యూస్

ఓదెల శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానం శ్రావణమాసం పురస్కరించుకొని ఆఖరి సోమవారం సందర్భంగా ఆలయంలో లక్ష లక్ష బిల్వర్చనశీ కార్యక్రమం వేద పండితులు ప్రధాన ఆలయ అర్చకులు ధూపం వీరభద్రయ్య సౌజన్యంతో. ఆలయ ఈవో బి సదయ్య ఆధ్వర్యంలోశ్రావణమాసం పురస్కరించుకొని ఆఖరి సోమవారం స్వామివారి సన్నిధానంలో లోక కళ్యాణార్థమై ఉదయం 10 గంటల నుండి సామూహిక లక్ష బిల్వార్చన కార్యక్రమం రంగా రంగా వైభవంగా నిర్వహించారు కార్యక్రమంలో గణపతి పూజ పుణ్యవచనం అమ్మవారికి సహస్ర కుంకుమార్చన రుద్ర హోమం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జంటలు హాజరై స్వామివారి లక్ష బిల్వర్చన కార్యక్రమంలో పాల్గొన్నారు స్వామివారి లక్ష బిల్వర్చన కార్యక్రమం రంగా రంగా వైభవంగా కన్నుల పండగ జరిగింది పూజ అనంతరం స్వామివారి తీర్థ స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు అయినారు ఈ కార్యక్రమానికి గోదావరిఖని వాస్తవ్యులు కన్నూరి రాజమల్లు తన సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్న ఆలయ అధికారులు



## వాసవి క్లబ్ వికేఎస్పీ ఆధ్వర్యంలో రక్తనిర్ధారణ శిబిరం



కరీంనగర్/జమ్మికుంట/ సెప్టెంబరు 07/అక్షర న్యూస్: జమ్మికుంట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు కేసి గుప్త జయంతి వారోత్సవాల సందర్భంగా వికేఎస్పీ జమ్మికుంట క్లబ్ ఆధ్వర్యంలో రక్తనిర్ధారణ శిబిరం నిర్వహించారు. అమ్మ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ జమ్మికుంట వారి సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాలలోని తొమ్మిది, పదవ తరగతుల విద్యార్థులు 50 మంది తమ రక్తనిర్ధారణ పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు గుండా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థుల వ్యక్తిగత అవసరాల దృష్ట్యా, సమాజ శ్రేయస్సు దృష్ట్యా తమ రక్త నమూనాలు తెలిసి ఉండటం వల్ల అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన వారికి సహకరించేందుకు ఉపయోగకరంగా ఉంటుందనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ రమేష్, ఐపీసీ గంప మహేందర్, వాసవి క్లబ్ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవరకొండ సతీష్ బాబు, ఉపాధ్యాయ బృందం, అమ్మ హాస్పిటల్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డోంగ్లీ ఎంపీడీఓ కార్యాలయ ప్రజా వాణి లో మాజీ ఎమ్మెల్యే ఫిర్యాదు



మద్నూర్ / సెప్టెంబర్ 07 ( అక్షరం న్యూస్ – కామారెడ్డి )

డోంగ్లీ మండలం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించునటువంటి ప్రజా వాణి కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఫిర్యాదు చేయడం జరిగిందని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజు పటేల్ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలు, ఎన్నికల హామీలు, అన్ని వర్గాల వారికి మొండి చెయ్యి కల్పిస్తున్న విధానం, రైతులకు మోసలు, విద్యార్థుల యొక్క మొండి బకాయిలు, నిరోద్యోగ భృతి, పెన్షన్ల పెంపకం,నిరోద్యోగ మహిళల భృతి, తదితర అంశాలు ప్రజా వాణి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకోవెళ్లడం జరిగిందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోమాలు చేసి ప్రభుత్వం యొక్క మెడలు వంచుతామని తెలిపారు. ప్రజా వాణి ఫిర్యాదులో మాజీ ఎమ్మెల్యే షిండే, పార్టీ మండల అధ్యక్షుడు రాజు పటేల్, మండల బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హర్జీత్ కౌర్‌కు 'శిక్షా రత్న అవార్డు' ప్రదానం




చిగురుమామిడి /సెప్టెంబర్ 07, అక్షరం న్యూస్,

చిగురుమామిడి మండలం ముల్కనూర్ తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హర్జీత్ కౌర్ ప్రతిష్టాత్మక 'శిక్షా రత్న అవార్డు–2026'ను అందుకున్నారు. హైదరాబాద్‌లోని కాన్హా శాంతి వనంలో సెప్టెంబర్ 6, న సూపర్ ఏఐ ఫౌండేషన్', 'హరి యూనివర్సిటీ' మరియు 'స్టడీ 9 మీడియా' సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. విద్యారంగంలో ఆమె కనబరిచిన అంకితభావం,విద్యా నాయకత్వ గుర్తించి ప్రిన్సిపాల్ హర్జీత్ కౌర్ ను సత్కరించారు.?ఈ కార్యక్రమంలో సూపర్ ఏఐ ఫౌండేషన్ ఫౌండర్ నిఖీలు గుండా, హరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. మల్గిరెడ్డి నర్సిరెడ్డి, మరియు స్టడీ 9 మీడియా ఫౌండర్ చేతుల మీదుగా హర్జీత్ కౌర్ ఈ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

# ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం భగ్నం చేసిన పోలీసులు





ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్ 07 అక్షరం న్యూస్

ఓదెల మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు హాయ్ రెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ అసెంబ్లీ ప్రాంగణంలో. బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలపై జరిగిన దాడిపై నిరసిస్తూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేసేందుకు ప్రయత్నం. చేస్తున్న తరుణంలో పోలీసులు వెంటనే దాన్ని నివారించారు చకచక్యంగా చేరుకొని సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేయకుండా నివారించడం జరిగింది. దీనికి నిరసిస్తూ రోడ్డుపై బిఆర్ఎస్ నాయకులు బయట ఉంచి వెంటనే పోలీసులు నిరసన కార్యక్రమాన్ని చదరగొట్టారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఐ రెడ్డి వెంకట్ రెడ్డి యువజన నాయకుడు శ్రీకాంత్ గౌడ్ సర్పంచులు సింగిల్ విండో మాజీ చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది ఆళ్ల రాజిరెడ్డి కరక మల్లారెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షులు వివిధ కమిటీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



### బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సంగ నరేష్ నేతృత్వంలో

# చలో అసెంబ్లీ కి తరలిన కరీంనగర్ బీజేవైఎం శ్రేణులు





కరీంనగర్/ సెప్టెంబర్ 07,అక్షరం న్యూస్ )

బిజేపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నారఘరాజు రాంచందర్ రావ్ గారు, బిజేవైయం రాష్ట్ర అధ్యక్షులు గణేష్ కుందెల తలపెట్టిన చలో అసెంబ్లీ ముట్టడి పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మల్లేశం సాయిని ఆధ్వర్యంలో తరలివెల్లి కరీంనగర్ జిల్లా బిజేపి,బిజేవైయం కార్యకర్తలు అసెంబ్లీ దగ్గరికి చేరుకున్న సమయంలో వారిని అసెంబ్లీ గేటు ముందు అక్రమంగా అరెస్టు చేసి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బిజేవైయం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సంగ నరేష్ మాట్లాడుతూ 40 లక్షల మంది విధ్యార్థుల కు సుమారు 15,000 వేల కోట్ల రూపాయల ఫీజు రీ-ఎంబర్స్మెంట్ ఇవ్వక ఈ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాల భవిష్యత్తు ను అందకారం లోకి నెట్టిందని,వారు పై చదువల కోరకు వెల్దామంటె వారికి కళాశాలల యాజమాన్యాలు సర్టిఫికేట్ల ను ఇవ్వక వారిని ఇబ్బందులకు గురి చేస్తుందని, రీ-ఎంబర్స్మెంట్ విద్యార్థుల కు ప్రభుత్వం ఇచ్చే భిక్ష కాదు వారి హక్కు అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి వారి యొక్క రీ-ఎంబర్స్మెంట్ డబ్బులను విడుదల చేయాలని లేని యెడల రానున్న రోజుల్లో బిజేపి ఈ ఉధ్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా నుంచి బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పత్తి పంటలో డ్రోన్ ద్వారా నానో ఎరువుల వినియోగంపై క్షేత్ర ప్రదర్శన



కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 07/అక్షరం న్యూస్: మండలంలోని సీతంపేట గ్రామంలో వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో రైతు వడ్లూరి వెంకటేశ్వర్లు పత్తి పంటలో డ్రోన్ సహాయంతో నానో ఎరువుల వినియోగంపై క్షేత్ర ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రోన్ సాంకేతికత ద్వారా నానో ఎరువులను పత్తి పంటకు పిచికారీ చేసే విధానాన్ని రైతులకు ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయంలో వినియోగించడం ద్వారా సమయం, కూలీల ఖర్చు తగ్గడంతో పాటు ఎరువులను సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని అధికారులు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు జి సునీత , మండల వ్యవసాయ అధికారి ఎం సూర్యనారాయణ , ఆత్మ సాంకేతిక నిర్వాహకురాలు బి స్రవంతి, వ్యవసాయ విస్తరణ అధికారులు మమత, ప్రవళిక, రాకేష్ మరియు పలువురు రైతులు పాల్గొన్నారు. రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను సద్వినియోగం చేసుకొని పంటల సాగులో మెరుగైన ఫలితాలు సాధించాలని అధికారులు సూచించారు.

## కోడిగుడ్లను ఎలా తింటే శరీరానికి అధిక మొత్తంలో పోషకాలు లభిస్తాయి.. వీటిని ఎలా తినాలి..?

అత్యంత పోషకపరమైన ఆహారాల్లో గుడ్లు కూడా ఒకటి. వీటిని రోజూ వారి ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల శరీరానికి ఎంతో మేలు కలుగుతుంది. వీటిలో అనేక పోషకాలు ఉంటాయి కనుక వీటిని సంపూర్ణ ఆహారంగా చెప్పవచ్చు. గుడ్లు కంప్లీట్ ప్రోటీన్ గా పరిగణిం చబడతాయి. శరీరం స్వయంగా తయారు చేసుకోలేని తొమ్మిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలు గుడ్డులో ఉంటాయి. కండరాల పునరుద్ధరణలో, పెరుగుదలలో, శరీర పనితీరుకు ఇవి ఎంతో సహాయపడతాయి. వీటితో పాటు గుడ్డులో విటమిన్ బి12, విటమిన్ డి, సెలీనియం, కొలిన్ వంటి ముఖ్యమైన పోషకాలు కూడా ఉంటాయి. బరువును నియంత్రించడంలో, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, కంటి ఆరోగ్యాన్ని కాపాడడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. గుడ్డును వివిధ రూపాల్లో వండుకుని తీసుకుంటూ ఉంటారు. అయితే గుడ్లను వండే విధానం వాటి పోషక విలువలపై ప్రభావం చూపిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

### ఉడకబెట్టి లేదా పోచింగ్ చేసి..

గుడ్లను కొందరు పచ్చిగా తీసుకుంటారు. అయితే ఇలా తీసుకోవడానికి బదులుగా గుడ్లను వండి తీసుకోవడం వల్ల వీటిలో ఉండే ప్రోటీన్ సులభంగా జీర్ణమవుతుంది. అలాగే గుడ్డులో ఉండే బయోటిన్ అనే విటమిన్ ను శరీరం సులభంగా ఉపయోగించుకోగలుగుతుంది. గుడ్లను తక్కువ సమయం తక్కువ ఉష్ణోగ్రత మీద ఉడికించి తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే గుడ్లను ఉడకబెట్టడం లేదా పోచింగ్ చేయడం అత్యంత ఆరోగ్యకరమైన పద్ధతుల్లో ఒకటి. గుడ్లను ఉడకబెట్టడం వల్ల నూనె, వెన్న వంటి వాటి అవసరం ఉండదు. దీంతో తక్కువ క్యాలరీలు, ఎక్కువ పోషకాలను తీసుకోగలుగుతారు. అలాగే తక్కువ ఉష్ణోగ్రతలో వండడం వల్ల వేడి వల్ల నశించే పోషకాలు ఎక్కువగా నశించకుండా ఉంటాయి. కొలెస్ట్రాల్ ఆక్సిడేషన్ కూడా తగ్గుతుంది.

### ఆలివ్ ఆయిల్ మేలు..

ఇక ఉడకబెట్టడంతో పాటు గుడ్లను స్క్రాంబుల్ చేసి కూడా తీసుకోవచ్చు. స్క్రాంబుల్ గుడ్లు కూడా ఆరోగ్యకరమైన ఎంపికల్లో ఒకటి. అయితే దీనిని తయారు చేసేటప్పుడు ఆలివ్ ఆయిల్ లేదా అవకాడో ఆయిల్ వంటి తక్కువ కొవ్వులు ఉన్న నూనెలను ఉపయోగించడం మంచిది. ఇందులో పాలకూర, క్యాప్సికం, టమాటా వంటి కూరగాయలు కలిపి తక్కువ ఉష్ణోగ్రత వద్ద వండి తీసుకోవడం వల్ల మరింత మేలు కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అదే విధంగా గుడ్లను ఎక్కువ సమయం ఎక్కువ ఉష్ణోగ్రత వద్ద వండడం మంచిది కాదని ఇలా వండడం వల్ల హానికరమైన సంయోగాలు ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు తెలియజేస్తున్నారు. అలాగే గుడ్డులో ఉండే పోషకాలను ఎక్కువ మొత్తంలో పొందడానికి వారు కొన్ని సూచనలను కూడా చేస్తున్నారు.

# భారత్ టైటిల్ ఫేవరేట్‌గా కనిపిస్తోంది

మహిళల ఆసియా కప్ 2026 టోర్నీలో హర్మన్‌ప్రీత్ సారథ్యంలోని భారత జట్టు సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. లీగ్ దశలో మూడు మ్యాచ్‌లకు మూడు గెలిచిన భారత్.. గ్రూప్-ఏ టాపర్‌గా నిలిచింది. గ్రూప్-బీ రన్నరప్‌తో సెమీఫైనల్ మ్యాచ్ ఆడనుంది. గ్రూప్-బీ రన్నరప్‌గా బంగ్లాదేశ్ నిలిచే అవకాశం ఉంది. అయితే ఆ జట్టుకు యూఏఈతో గట్టి పోటీ నెలకొంది. ఈ రెండు జట్ల మధ్య మంగళవారం జరిగే మ్యాచ్ ఫలితంతో భారత్ సెమీస్ ప్రత్యర్థి ఎవరో తేలిపోనుంది.గత చరిత్ర చూసుకున్నా.. ఫామ్ పరిశీలించినా.. భారత్ టైటిల్ ఫేవరేట్‌గా కనిపిస్తోంది. అయితే ఈ టోర్నీలో భారత్ విజేతగా నిలిచినా.. ట్రోఫీ దక్కే పరిస్థితులు కనిపించడం లేదు. ఎందుకంటే పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ఛైర్మన్ మోహ్సిన్ నఖ్వీ.. ఆసియా క్రికెట్ కౌన్సిల్(ఏసీసీ) ఛైర్మన్ హోదాలో ఫైనల్ మ్యాచ్‌కు చీఫ్ గెస్ట్‌గా హాజరుకానున్నాడు. అతనే మహిళల ఆసియా కప్ 2026 విజేతకు ట్రోఫీ అందజేయనున్నాడు. ఈ విషయంపై అధికారిక సమాచారం లేకపోయినప్పటికీ.. చీఫ్ గెస్ట్ మోహ్సిన్ నఖ్వీనే అంటూ వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. గతేడాది పురుషుల ఆసియా కప్ 2025 ఫైనల్ మోహ్సిన్ నఖ్వీ కారణంగా రసాభాసగా మారిన సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో విజేతగా నిలిచిన భారత్.. నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీ అందుకునేందుకు



నిరాకరించింది. మరోవైపు నఖ్వీ కూడా తనే ట్రోఫీని అందజేస్తానని పట్టుబట్టాడు. అంతేకాకుండా ట్రోఫీని తనవెంట తీసుకెళ్లిపోయాడు. దాంతో భారత ఆటగాళ్లు ట్రోఫీ లేకుండానే సంబరాలు చేసుకున్నారు. ఇప్పటికీ ఆ ట్రోఫీ ఏసీసీ కార్యాలయంలోనే ఉంది. బీసీసీఐ ఎన్నిసార్లు డిమాండ్ చేసినా మోహ్సిన్ మాత్రం వెనక్కి తగ్గలేదు. మహిళల ఆసియా కప్ ఫైనల్ అనంతరం కూడా ఇవే పరిస్థితులు పునరావృతమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. సెప్టెంబర్ 13న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. భారత్ విజేతగా నిలిస్తే మాత్రం.. నఖ్వీ చేతుల మీదు టైటిల్ తీసుకోదు. అదే జరిగితే మరోసారి ట్రోఫీ లేకుండానే భారత్ విజేతగా స్వదేశానికి రావాల్సి ఉంటుంది. ఏం జరుగుతుందో చూడాలి. భారత్ చేతిలో చిత్తుగా ఓడిన పాకిస్థాన్.. సెమీస్ బెర్త్ కోసం తండ్లాడుతోంది. నేడు (సోమవారం) హాంగ్‌కాంగ్‌తో జరిగే ఆఖరి లీగ్ మ్యాచ్‌లో విజయం సాధిస్తేనే పాక్ సెమీస్ చేరనుంది. లేదంటే ఇంటిబాట పడుతోంది.

# ఇండస్ట్రీకి గుడ్ బై చెప్పేస్తుందా?

లేడీ సూపర్ స్టార్ గా తనకంటూ చెరగని ముద్ర వేసుకున్న కథానాయిక అనుష్క శెట్టి. -అరుంధతి-, -భాగమతి-, -బాహుబలి- వంటి భారీ చిత్రాలతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న స్వీటీ గత కొంతకాలంగా వెండితెరకు.. మీడియా ప్రమోషన్లకు దూరంగా ఉండటం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అమ్మడు నటించిన చిత్రాలు విడుదలవుతున్నా? ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం వెనుక పలు అనుమానాలు వ్యక్తమవుతు



న్నాయి. తాజా సమాచారం ప్రకారం అనుష్క నటనా జీవితానికి ముగింపు పలకాలనే ఆలోచనలో ఉన్నట్లు పరిశ్రమలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం అనుష్క మలయాళంలో తెరకెక్కుతోన్న భారీ బడ్జెట్ జానపద చిత్రం -కథనార్: ది విల్డ్ సోర్సరర్- లో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రం ఫలితంపైనే అనుష్క భవిష్యత్తు ప్రణాళికలు ఆధారపడి ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో క్రమం తప్పకుండా వరుస సినిమాలు చేసిన అనుష్క ఇటీవల కాలంలో కథల ఎంపికలో అత్యంత జాగ్రత్త వహిస్తున్నారు. మనసుకు నచ్చిన, ప్రాధాన్యత ఉన్న పాత్రలకు మాత్రమే ఓకే చెబుతున్నారు. అయితే సినిమాల ఎంపిక తగ్గించడంతో పాటుగా ఆయా చిత్రాల ప్రచార వేదికలపై ఆమె కనిపించకపోవడం అభిమానులను కలవరపెడుతోంది. పర్సనల్ లైఫ్, ఫిట్‌నెస్ లైఫ్‌స్టైల్‌పై దృష్టి పెట్టడం వల్లే ఆమె గ్లామర్ ప్రపంచానికి కాస్త విరామం ఇచ్చారని కొందరు విశ్లేషిస్తున్నారు. -కథనార్- చిత్రం పాన్-ఇండియా స్థాయిలో అత్యంత అట్టహాసంగా విడుదల కానుంది. ఈ సినిమా కనుక బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయాన్ని సాధిస్తే అనుష్క కెరీర్‌ను మరికొంత కాలం కొనసాగించే అవకాశం ఉందంటున్నారు. ఒకవేళ ప్రాజెక్ట్ ఫలితం తారుమారైతే స్వీటీ పూర్తిస్థాయిలో చిత్ర పరిశ్రమకు గుడ్ బై చెప్పి, వ్యక్తిగత జీవితానికే ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తున్నట్లు ప్రచారం మొదలైంది. అనుష్క శెట్టి గ్లామర్ పాత్రలకే పరిమితం కాలేదు. లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో బాక్సాఫీస్ వద్ద



హీరోలకు సమానంగా వసూళ్లు రాబట్టిన నటి. టాలీవుడ్, కోలీవుడ్‌లలో తిరుగులేని ఇమేజ్‌ను సంపాదించుకున్న అమ్మడు పరిశ్రమను వీడుతున్నారనే వార్తలు అభిమానులను నిరాశకు గురి చేస్తున్నాయి. సోషల్ మీడియా వేదికగా స్వీటీ తిరిగి పూర్తిస్థాయిలో సినిమాలు చేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఏది ఏమైనా? -కథనార్- చిత్రం విడుదలయ్యే వరకు ఈ ప్రచారాలపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. అనుష్క నిర్ణయం ఏదైనా? అమ్మడు మళ్లీ పూర్వ వైభవంతో వెండితెరపై మెరవాలని.. మరిన్ని పవర్‌ఫుల్ పాత్రలతో ప్రేక్షకులను అలరించాలని అభిమానులు మాత్రం బలంగా కోరుకుంటున్నారు.

# ఇషాన్ కిషన్ డబుల్ సెంచరీ

**దులీప్ ట్రోఫీ ఫైనల్లో అరుదైన చరిత్ర**

దులీప్ ట్రోఫీ ఫైనల్లో ఇషాన్ కిషన్ చరిత్ర సృష్టించాడు. ఈస్ట్ జోన్ తరఫున కెప్టెన్‌గా బరిలోకి దిగిన అతడు అద్భుతమైన డబుల్ సెంచరీతో అదరగొట్టాడు. సౌత్ జోన్‌తో జరుగుతున్న ఫైనల్లో సోమవారం రెండో రోజు ఆటలో 200 పరుగుల మార్క్‌ను అందుకున్నాడు. ఆదివారం ఆట ముగిసే సమయానికి ఇషాన్ 111 పరుగులతో అజేయంగా ఉన్నాడు. రెండో రోజు కూడా అదే జోరు కొనసాగించాడు. ఈ డబుల్ సెంచరీతో దులీప్ ట్రోఫీ ఫైనల్లో 200 పరుగులు చేసిన ఐదో బ్యాటర్‌గా నిలిచాడు. ఇప్పటివరకు ఈ ఘనత సాధించిన వారిలో రమణ్ లాంబా, అన్షుమన్ గైక్వాడ్, ఛటేశ్వర్ పుజారా, యశస్వి జైస్వాల్ ఉన్నారు. 1987-88 సీజన్‌లో రమణ్ లాంబా 320 పరుగులతో అత్యధిక స్కోరు నమోదు చేశాడు. అదే సీజన్‌లో అన్షుమన్ గైక్వాడ్ 216 పరుగులు చేశాడు. 2016-17లో పుజారా 256 పరుగులతో అజేయంగా నిలిచాడు. 2022-23లో యశస్వి జైస్వాల్ 209 పరుగులు చేశాడు. మొదటి రోజు ఇషాన్, కుమార్ కుశాగ్ర కలిసి ఈస్ట్ జోన్‌ను పటిష్ఠ స్థితిలో నిలిపారు. వీరిద్దరూ 26.4 ఓవర్లలో 144 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పారు. రోజు ముగిసే సమయానికి ఈస్ట్ జోన్ 385/4తో నిలిచింది. రెండో రోజు కుశాగ్ర కూడా సెంచరీ పూర్తి చేసి ఔటయ్యాడు. అయినా ఇషాన్ ఇన్నింగ్స్‌పై దాని



ప్రభావం పడలేదు. ఈ డబుల్ సెంచరీతో ఇషాన్ ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 4,000 పరుగుల మైలురాయిని కూడా దాటాడు. ఇదే ఫార్మాట్‌లో అతడికి ఇది 10వ సెంచరీ. సుదీర్ఘ ఫార్మాట్‌లో తన స్థానాన్ని తిరిగి సాధించేందుకు ఇషాన్ చేస్తున్న ప్రయత్నాలకు ఈ ఇన్నింగ్స్ మరింత బలాన్నిచ్చింది. ఈస్ట్ జోన్ చివరిసారిగా 13 ఏళ్ల క్రితం దులీప్ ట్రోఫీని గెలిచింది. ప్రస్తుత ఫైనల్లో ఆ జట్టు ఆధిపత్యంలో ఉంది. బౌలర్లు రాణిస్తే రెండోసారి బ్యాటింగ్ చేయకుండానే టైటిల్ గెలిచే అవకాశం ఉంది.

## 'రంభ ఊర్వశి మేనక' కలెక్షన్స్ జోరు




ఈమధ్య సీరియస్ రోల్స్, ఇంటెన్స్ డ్రామాలు చేస్తూ వచ్చిన అల్లరి నరేష్.. మళ్లీ తన సొంత ట్రాక్ అయిన ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైన్‌మెంట్ వైపు అడుగులేశారు. ఆడియన్స్ కూడా ఆయన నుంచి ఎక్కువగా ఆశించేది వింటేజ్ కామెడీ టైమింగే కావడంతో లేటెస్ట్ మూవీ 'రంభ ఊర్వశి మేనక'పై రిలీజ్ ముందే క్రేజ్ ఏర్పడింది. ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో అవుట్ అండ్ అవుట్ కామెడీ ట్రాక్ లో ఈ సినిమా థియేటర్లలోకి వచ్చింది. మొదటి రోజు మార్నింగ్ షోస్ పడగానే కొన్ని చోట్ల మిక్స్‌డ్ టాక్ వినిపించినప్పటికీ, సినిమాలోని ఫన్ ఎలిమెంట్స్ కుర్రాళ్లతో పాటు ఫ్యామిలీస్ కి కనెక్ట్ అవ్వడం మొదలైంది. రొటీన్ కమర్షియల్ మాస్ సినిమాల మధ్య కాసేపు రిలాక్స్ అయి హాయిగా నవ్వుకునే స్పేస్ దొరకడంతో నెమ్మదిగా మౌత్ టాక్ బలపడింది. ముఖ్యంగా శనివారం, ఆదివారం నాటికి బీ, సీ సెంటర్లలో కూడా ఈవెనింగ్ షోలకు ఆక్యుపెన్సీలు మెరుగవుతూ వచ్చాయి. ఈ పాజిటివ్ వర్డ్ ఆఫ్ మౌత్ బాక్సాఫీస్ కలెక్షన్లలో కనిపిస్తోంది. మొదటి మూడు రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 4.40 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి డీసెంట్ వీకెండ్ నంబర్లను నమోదు చేసింది. మిక్స్‌డ్ టాక్ ప్రభావం కొంత ఉన్నప్పటికీ ఈ స్థాయి వసూళ్లు రాబట్టడం మామూలు విషయం కాదు. అల్లరి నరేష్ టైమింగ్‌కి, కామెడీ జానర్‌కు ఇంకా ఆ క్రేజ్ తగ్గలేదని చెప్పవచ్చు. సినిమాలో స్వర్గలోకం నేపథ్యం, రంభ, ఊర్వశి, మేనకలుగా కనిపించిన నటీమణులతో నరేష్ చేసిన కామెడీ ట్రాక్స్ కూడా హైలెట్ అయ్యాయి. లాజిక్కులు వెతక్కుండా కేవలం ఎంటర్‌టైన్‌మెంట్‌ను మాత్రమే ఎంజాయ్ చేసే ఆడియన్స్‌కు ఈ కంటెంట్ బాగా రీచ్ అయింది. చైతన్ భరద్వాజ్ అందించిన మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఆ ఫన్ మూడ్‌ను నిలబెట్టడంలో సాయపడ్డాయి. కథ పరంగా కన్ఫ్యూజన్ ఏమి లేదు, రన్‌టైమ్ తక్కువగా ఉండటం, నరేష్ తన మార్క్ కామెడీతో నెట్టుకురావడం సినిమాకు కలిసొచ్చింది. దర్శకుడు చంద్రమోహన్ నరేష్ కు తగ్గ ఫన్ ను క్రియేట్ చేశాడు, హాస్య మూవీస్ నిర్మాణ విలువలు సినిమా స్కేల్‌కు సరిపోయేలా ఉన్నాయి. పెద్దగా హంగులకు పోకుండా కేవలం ఫన్ ట్రాక్స్‌పైనే ఫోకస్ పెట్టడంతో బాక్సాఫీస్ వద్ద వీకెండ్ వరకు ఒక మోస్తరుగా నిలబడగలిగింది. అయితే చిత్రానికి అసలైన ఛాలెంజ్ సోమవారం నుంచే మొదలవుతోంది. వీకెండ్‌లో వచ్చిన డీసెంట్ నంబర్స్ మిక్స్‌డ్ టాక్ ఉన్న సినిమాలకు వర్కింగ్ డేస్‌లో కంటిన్యూ అవ్వడం అంత సులువు కాదు. ఇక రాబోయే రోజుల్లో ఈ సినిమా ఎలాంటి కలెక్షన్స్ అందుకుంటుందో చూడాలి.

## 'ది ప్యారడైజ్' విడుదల వాయిదా?



నేచురల్ స్టార్ నాని కథా నాయకుడిగా నటిస్తున్న యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' విడుదల తేదీపై మళ్లీ నీలినీడలు కమ్ముకున్నాయి. ముందుగా ప్రకటించిన ప్రకారం సెప్టెంబర్ 24న ఈ చిత్రాన్ని విడు దల చేయాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వాయిదా పడే అవకా శం ఉందని టాలీవుడ్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది. పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం కారణంగా సినిమాను అక్టోబర్ 1వ తేదీకి మార్చాలని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఫిల్మ్ నగర్ వర్గాల సమాచారం ప్రకారం, 'ది ప్యారడైజ్' క్లైమాక్స్‌లో భారీ స్థాయిలో వీఎఫ్‌ఎక్స్, సీజీ వర్క్ ఉంది. ఈ గ్రాఫిక్స్ పనులు అనుకున్న సమయానికి పూర్తి కావడం లేదని, అందుకే విడుదల తేదీని వాయిదా వేయాలనే ఆలోచనలో ఉన్నారని అంటున్నారు. నిర్మాత సుధాకర్ చెరుకూరి ఒక్క క్లైమాక్స్ సీజీ వర్క్ కోసమే సుమారు రూ.2 కోట్లు ఖర్చు చేస్తున్నారని, నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదనే ఉద్దేశంతోనే ఈ జాప్యం జరుగుతోందని సమాచారం. ఒకవేళ ఈ సినిమా అక్టోబర్ 1కి వాయిదా పడితే, బాక్సాఫీస్ వద్ద ఆసక్తికర పోటీ నెలకొననుంది. నాగవంశీ నిర్మించిన 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47' అక్టోబర్ 2న విడుదల కానుంది. విశేషమేమిటంటే, 'ది ప్యారడైజ్' నైజాం హక్కుల్లో నాగ వంశీకి 25 శాతం వాటా ఉంది. గతంలో 'ది ప్యారడైజ్' కోసం ఆయన తన సినిమాను వాయిదా వేసుకున్నారు. ఇప్పుడు ఈ రెండు చిత్రాలు దాదాపు ఒకేసారి విడుదలయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. అక్టోబర్ రెండో వారంలో విజయ్ దేవరకొండ 'రణబాలి', సూపర్ స్టార్ రజనీకాంత్ 'జైలర్ 2' వంటి పెద్ద సినిమాలు కూడా రానుండటంతో పోటీ మరింత తీవ్రంగా ఉండనుంది. ఇప్పటికే 'ప్యారడైజ్' సినిమా రెండుసార్లు వాయిదా పడింది. తొలుత మార్చి 26, ఆ తర్వాత ఆగస్టు 21 తేదీలను ప్రకటించి, చివరకు సెప్టెంబర్ 24ను ఖరారు చేశారు. ఇప్పుడు మరోసారి వాయిదా పడితే ఇది మూడోసారి అవుతుంది. ఇది డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609